చదవండి.. చదివించండి..
శుభోదయ
నిజమైన వార్తలు.. నమ్మకమైన పత్రిక
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 137 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం - 07 - జులై - 2026 | వెల రూ. 5 /-

## హైదరాబాద్ విమానాశ్రయంలో సెప్టెంబర్ నుంచి కొత్త ఛార్జీలు?



- హైదరాబాద్‌కు వచ్చే విమాన ప్రయాణికులపై యూడీఎఫ్ ప్రతిపాదన
- విమానాశ్రయ విస్తరణ కోసమే ఈ కొత్త విధానం
- ప్రస్తుతానికి మొత్తం ఫీజులో మార్పు లేదు, భవిష్యత్తులో తగ్గే అవకాశం
- ఏఈఆర్ఏకు ప్రతిపాదనలు సమర్పించిన జీహెచ్ఐఏఎల్
- ఆమోదం లభిస్తే సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి ఛార్జీలు

▸▸2

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు
- భగీరథ్‌కు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరపు న్యాయవాది వాదన
- సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వివరణ
- బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా అభియోగాలను సవరించినట్లు పోలీసుల వెల్లడి



▸▸2

# ప్రపంచ పటంలో తెలంగాణ పర్యాటకం



- పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష
- తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి
- మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
- పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తిస్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి యాదాద్రి తరహాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యమిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూములను 'ఎకో టూరిజం' కింద అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని చారిత్రక పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే అక్కడి ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని అధికారులకు తెలిపారు.

## 'ఉగ్రం' రైఫిల్‌కు కేంద్రం పచ్చజెండా..

- హైదరాబాదీ స్టార్టప్ ఘనత



- ఆర్మీ, హోం శాఖ కీలక పరీక్షలను పూర్తిచేసిన 'ఉగ్రం' రైఫిల్
- హైదరాబాద్‌కు చెందిన 'ద్విప డిఫెన్స్, డీఆర్‌డీఓ సంయుక్తంగా అభివృద్ధి
- సీఆర్పీఎఫ్, ఐటీబీపీ వంటి కేంద్ర బలగాల్లోకి ప్రవేశానికి మార్గం సుగమం
- ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో దేశీయంగా తయారీ
- కేవలం 100 రోజుల రికార్డు సమయంలో రూపకల్పన, ప్రోటోటైప్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో మరో కీలక ముందడుగు పడింది. తెలంగాణకు చెందిన స్టార్టప్ సంస్థ 'ద్విప డిఫెన్స్' స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 7.62x51 ఎంఎం 'ఉగ్రం' అసాల్ట్ రైఫిల్, భారత సైన్యం మరియు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) నిర్వహించిన కఠిన పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించింది. ఈ ఫలితంతో కేంద్ర సాయుధ పోలీస్ బలగాల (సీఏపీఎఫ్) అమ్ములపొదిలోకి ఈ స్వదేశీ ఆయుధం చేరేందుకు మార్గం సుగమమైంది. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) పరిధిలోని 'ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' (ఏఆర్‌డీఈ) సహకారంతో ద్విప డిఫెన్స్ కేవలం 100 రోజుల రికార్డు సమయంలో ఈ రైఫిల్ ప్రోటోటైప్‌ను సిద్ధం చేసింది.

▸▸2

## ఒక్కటి కూల్చితే.. వంద కడతాం

- హైడ్రా నోటీసులపై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు..!

- ఫాతిమా కాలేజ్ పేరుతో తమను భయపెట్టాలని చూస్తున్నారన్న అక్బరుద్దీన్
- తాము ఎలాంటి అవినీతికి పాల్పడ లేదన్న ఎంఐఎం ఎమ్మెల్యే
- పేదల కోసం వంద విద్యాసంస్థలు నిర్మిస్తామని వ్యాఖ్య



▸▸2

## పహల్గామ్ దాడి వెనుక పాక్ కుట్ర..

- హాఫీజ్ సయీద్‌ను నిందితుడిగా చేర్చిన ఎన్ఐఏ

- వ్యక్తిగత హోదాలో హాఫీజ్ సయీద్‌ను నిందితుడిగా పేర్కొన్న ఎన్ఐఏ
- లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్ అధినేతగానూ అభియోగాలు
- యూపీఏపీఏ, బీఎన్ఎస్ కింద తీవ్ర అభియోగాలు నమోదు
- పాక్ కుట్రపై కొనసాగుతున్న ఎన్ఐఏ దర్యాప్తు



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌ను నిందితుడిగా పేర్కొంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అదనపు చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ దాడి వెనక సరిహద్దు అవతల నుంచి పన్నిన కుట్ర, ఉగ్రవాద సంస్థల పాత్రపై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ చర్యకు ప్రాధాన్యం ఏర్పడింది. జమ్మూలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో దాఖలైన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో హాఫీజ్ సయీద్‌ను వ్యక్తిగత హోదాలోనే కాకుండా నిషేధిత లష్కరే తోయిబా, దాని అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) అధినేతగా కూడా నిందితుడేనని పేర్కొంది..

▸▸2

## రూ.70 వేలు లంచం

- ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన చేర్యాల తహసీల్దార్



- సిద్దిపేట జిల్లాలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్
- చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు
- నాలా కన్వర్షన్ కోసం రూ.70,000 డిమాండ్ చేసినట్లు ఆరోపణ

▸▸2

## హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం..

- రంగంలోకి ఉన్నతాధికారులు



- ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన ప్రాజెక్టుపై అధికారుల దృష్టి
- అనుమతులు లేవని స్పష్టం చేసిన ఇరిగేషన్ శాఖ
- నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

▸▸2



## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు

- రాంచందర్ రావు

- కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయన్న రాంచందర్
- జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టలేదని విమర్శ
- హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని మండిపాటు

▸▸2

## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు..

## వర్చువల్‌గా కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

**మొదటిపేజీ తరువాయి..**
సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసుకు సంబంధించి టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ సోమవారం నాంపల్లి క్రిమినల్ కోర్టు ఎదుట వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో మరికొందరు నిందితులు విచారణకు గైర్హాజరు కావడంతో, న్యాయస్థానం తదుపరి విచారణను జులై 29కి వాయిదా వేసింది. 2024 డిసెంబర్ 4న 'పుష్ప 2: ది రూల్' చిత్ర ప్రత్యేక ప్రదర్శన సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో రేవతి (35) అనే మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ బాలుడు సుదీర్ఘకాలం పాటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన చిక్కడపల్లి పోలీసులు, భద్రతా లోపాలు మరియు నిర్వాహకుల వైఫల్యాలను గుర్తించారు. ఈ మేరకు 2025 డిసెంబర్‌లో న్యాయస్థానానికి 500 పేజీల చార్జిషీట్‌ను పోలీసులు సమర్పించారు. ఇందులో అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా పేర్కొన్నారు. ఈ కేసులో థియేటర్ యాజమాన్యంతో పాటు, బన్నీ బౌన్సర్లు సహా మొత్తం 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. సోమవారం జరిగిన విచారణ సమయంలో అల్లు అర్జున్ ముంబైలో షూటింగ్‌లో ఉండటంతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యేందుకు కోర్టు అనుమతించింది. అప్పట్లో ఘటన జరిగిన అనంతరం అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయగా, ఆ తర్వాత ఆయనకు మధ్యంతర బెయిల్ లభించింది. బాధితురాలి కుటుంబానికి అల్లు అర్జున్, ఆయన కుటుంబ సభ్యులు మరియు 'పుష్ప-2' చిత్రబృందం ఆర్థిక సహాయాన్ని అందించారు.

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**మొదటిపేజీ తరువాయి..** పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాది కోర్టును కోరారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఇంకా పలువురు సాక్షులను విచారించాల్సి ఉందని తెలిపారు. ఈ దశలో బెయిల్ మంజూరైతే వారిపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. భగీరథ్ జైలులో ఉంటేనే దర్యాప్తు పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు. మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీసులు దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన తర్వాత ఆరోపణల తీవ్రత దృష్ట్యా అభియోగాలను సవరించినట్లు కోర్టుకు వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం పెంచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

## ఒక్కటి కూల్చితే.. వంద కడతాం

### - హైడ్రా నోటీసులపై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు..!

**మొదటిపేజీ తరువాయి..** సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించారంటూ ఫాతిమా ఒవైసీ విద్యాసంస్థలపై హైడ్రా విచారణ జరుపుతున్న నేపథ్యంలో, చాంద్రాయణగుట్ట ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ గౌస్‌నగర్‌లోని విద్యా క్యాంపస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఫాతిమా కళాశాల పేరుతో తమను భయపెట్టాలని చూస్తున్నారని, తాము ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. తమ విద్యాసంస్థలను కూల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు తలొగ్గే ప్రసక్తే లేదని, వాటిని ఎలా కాపాడుకోవాలో తమకు బాగా తెలుసని అక్బరుద్దీన్ హెచ్చరించారు. "ఒక్క విద్యాసంస్థను కూల్చేస్తే.. పేద ప్రజల కోసం వంద విద్యాసంస్థలను నిర్మించి చూపిస్తాం" అని ఆయన సవాల్ విసిరారు. సంస్థలు ఉన్నా లేకపోయినా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సాలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ హోదాలో 366 మంది పేద విద్యార్థుల పేరున రూ.కోటీ 19 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు.

## 'ఉగ్రం' రైఫిల్‌కు కేంద్రం పచ్చజెండా..

### - హైదరాబాదీ స్టార్టప్ ఘనత

**మొదటిపేజీ తరువాయి..**
దేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితుల్లో నిర్వహించిన ఫీల్డ్ ట్రయల్స్, విశ్వసనీయత మరియు సామర్థ్య పరీక్షల్లో ఇది తన సత్తా చాటింది. దీంతో సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, ఎన్ఎస్‌జీ వంటి భద్రతా బలగాల్లో దీన్ని ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతం కానుంది.

**రైఫిల్ ప్రత్యేకతలు**
'ఉగ్రం' రైఫిల్ బరువు 4 కిలోల కంటే తక్కువగా ఉండి, 500 మీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. ఇందులో 20 రౌండ్ల సామర్థ్యం గల మ్యాగజైన్ ఉండగా, ఇది సింగిల్ మరియు ఫుల్ ఆటోమేటిక్ ఫైరింగ్ మోడ్‌లను సపోర్ట్ చేస్తుంది. ముఖ్యంగా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు, క్లిష్టమైన ఆపరేషన్ల కోసం దీనిని ప్రత్యేకంగా రూపొందించారు.

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో కేటాయించిన 13 ఎకరాల స్థలంలో ద్విప డిఫెన్స్ తన తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ విజయంపై కంపెనీ ఎండీ సిబు జోసెఫ్ స్పందిస్తూ, వివిధ భద్రతా బలగాల నుంచి ఈ రైఫిల్‌కు మంచి ఆదరణ లభించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో రక్షణ రంగ పరికరాల తయారీ కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ స్థానం మరింత పటిష్ఠమైంది.

## రూ.70 వేలు లంచం..

### - ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన చేర్యాల తహసీల్దార్

**మొదటిపేజీ తరువాయి..** సిద్దిపేట జిల్లాలో ఒక ప్రభుత్వ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. చేర్యాల తహసీల్దార్‌గా విధి నిర్వహణలో ఉన్న కొర్రా దిలీప్ నాయక్, రూ.70,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నాగపురి గ్రామంలోని పలు సర్వే నంబర్లకు సంబంధించి 11 నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి) దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం ఫిర్యాదుదారుడి నుంచి తహసీల్దార్ ఈ లంచం డిమాండ్ చేశారు. జమున కనకమ్మ మరియు ఇతరుల పేర్లపై ఉన్న 30 గుంటల భూమికి సంబంధించిన పనుల నిమిత్తం ఆయన ఈ మొత్తాన్ని తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం చేర్యాలలోని తన కార్యాలయంలోనే దిలీప్ నాయక్ లంచం తీసుకుంటుండగా, పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దిలీప్ నాయక్‌ను అరెస్ట్ చేసి, హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే తమ టోల్-ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## పహల్గామ్ దాడి వెనుక పాక్ కుట్ర..

### - హఫీజ్ సయీద్‌ను నిందితుడిగా చేర్చిన ఎన్ఐఏ

**మొదటిపేజీ తరువాయి..** అతనిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)-1967 కింద పలు అభియోగాలు నమోదు చేసింది. భారత్‌పై యుద్ధం చేయడానికి కుట్ర పన్నడం, ఉగ్రదాడికి సరిహద్దు అవతల నుంచి ప్రణాళిక రూపొందించడం వంటి తీవ్రమైన ఆరోపణలను కూడా ఎన్ఐఏ చేర్చింది. ఇప్పటికే దాఖలైన 1,597 పేజీల అసలు చార్జ్‌షీట్‌కు కొనసాగింపుగా ఈ అదనపు చార్జ్‌షీట్‌ను సమర్పించినట్లు ఎన్ఐఏ తెలిపింది. శాస్త్రీయ ఆధారాలు, క్షేత్రస్థాయి విచారణ, సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా పాకిస్థాన్ కుట్ర, హఫీజ్ సయీద్ పాత్రను వివరించినట్లు వెల్లడించింది. గతేడాది డిసెంబర్ 15న దాఖలైన తొలి చార్జ్‌షీట్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాది సాజిద్ జట్, ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైన ముగ్గురు ఉగ్రవాదులు, అరెస్టయిన ఇద్దరు నిందితులను ఎన్ఐఏ చేర్చింది. లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్‌లపై కూడా అభియోగాలు మోపింది. 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఈ దాడిలో మతాన్ని లక్ష్యంగా చేసుకుని పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఒక స్థానిక పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. మొదట అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రాథమిక దర్యాప్తు అనంతరం కేంద్ర హోంశాఖ ఈ కేసును ఎన్ఐఏకు బదిలీ చేసింది. పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్, ఈ దాడి వెనుక ఉన్న విస్తృత కుట్రపై దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ తెలిపింది.

## హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం.. - రంగంలోకి ఉన్నతాధికారులు



**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ నగరానికి తలమానికమైన హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో అక్రమ నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించారు. నీటిపారుదల శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఓ నిర్మాణాన్ని చేపడుతోందని ఫిర్యాదులు రావడంతో సోమవారం ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల నేతృత్వంలోని బృందం నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి తమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని నీటిపారుదల శాఖ స్పష్టం చేయడంతో ఈ తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పూర్తిస్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టే నిర్మాణాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ నగరానికి చారిత్రక, పర్యావరణ వారసత్వంగా ఉన్న హుస్సేన్ సాగర్‌ను సంరక్షించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు

### - రాంచందర్ రావు

**మొదటిపేజీ తరువాయి..** జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ వల్లే ఈ పక్షపాతమని... హైడ్రా అందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలని, లేనిపక్షంలో విపక్షాల అక్రమాలపై రాష్ట్రవ్యాప్త పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

## పాతబస్తీలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేత!

**నేటి శుభోదయ హైదరాబాద్ :** హైదరాబాద్ పాతబస్తీ వాసులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) కీలక ప్రకటన విడుదల చేసింది. గోషామహల్ పరిధిలోని అల్లాబండ రిజర్వాయర్ వద్ద చేపడుతున్న అత్యవసర మరమ్మతుల కారణంగా జూలై 6, సోమవారం ఉదయం 6 గంటల నుంచి 24 గంటల పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ పనులు మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయని జలమండలి అధికారులు వెల్లడించారు. 10 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల అల్లాబండ రిజర్వాయర్ ఇన్లెట్, అవుట్‌లెట్ పైప్‌లైన్ల వద్ద భారీ లీకేజీలు ఏర్పడటంతో, వాటిని అరికట్టేందుకు బటర్ ఫ్లై వాల్వులను మార్చాలని అధికారులు నిర్ణయించారు. ఈ మరమ్మతుల నేపథ్యంలో గోల్కొండ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోనుంది.




## మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి పరారైన పోక్సో కేసు నిందితుడు

**నేటి శుభోదయ, మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సంచలన ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఒక నిందితుడు మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి సినిమా ఫక్కీలో తప్పించుకు పారిపోయాడు. వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన కిశోర్ రెడ్డి... ఒక మైనర్ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, అతడిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. గత 25 రోజులుగా రిమాండ్‌లో ఉన్న కిశోర్ రెడ్డి, జైలు నుంచి పారిపోయేందుకు పక్కా ప్లాన్ వేశాడు. ఇందుకోసం తోటి ఖైదీల టవళ్లను సేకరించినట్లు తెలుస్తోంది. జైలు బాత్‌రూం పైకి ఎక్కి, రక్షణ గోడపైకి చేరుకున్నాడు. అనంతరం సేకరించిన టవళ్లను ఒకదానికొకటి గట్టిగా ముడివేసి, తాడులా మార్చి గోడ అవతలి వైపునకు జారి తప్పించుకున్నాడు. ఖైదీ పరారీని గుర్తించిన జైలు అధికారులు వెంటనే స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, జైలు నుంచి పారిపోయిన అనంతరం నిందితుడు తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి... తాను ఇంటికి వస్తున్నట్లు చెప్పగా, వారు వద్దని వారించినట్లు పోలీసులు గుర్తించారు. జైలు భద్రతా వైఫల్యంపై జైళ్ల శాఖ డీఐజీ రహస్యంగా విచారణ జరిపినట్టు సమాచారం.

## ఆయిల్ ఫామ్ తో మంచి లాభాలు సాధించాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, బోనకల్ మండలంలోని లక్ష్మి పురం, తూటికుంట్ల, గోవిందాపురం గ్రామలలో , చింతకాని మండల కేంద్రంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ను స్థానిక రైతులు శ్రీనివాసరావు, రమేష్ , వెంకటేశ్వర్లు లచే మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు ప్రారంభించారు. రైతుల వ్యవసాయ భూమిలో 51 ఎకరాలలో 2907 ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. వ్యవసాయేతర పంటల్లో మంచి లాభాలు ఉన్న ఆయిల్ పామ్ తోట నాటుకోవడం మంచిదని, పామ్ ఆయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలు వేసుకోని ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ జజాల నవ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## పందిమడుగులో హరితహారం చెట్లను నరికిన వారికి జరిమానా

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** హరిత హారం చెట్ల నరికి వేత పై పంది మడుగు సర్పంచ్ గోవింద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగాయి. అయితే కొందరు వ్యక్తులు విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్నాయని కారణంతో మరి కొందరు చెట్లను నరికి చేనుకు కంచె వేసుకుంటున్నారు.ఈ ఘటన పై పందిమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ స్పందించి చెట్లు నరికిన ఒకరికి రూ.2వేలు, మరొకరికి రూ.1000 జరిమానా విధించారు. ఎవరైనా రోడ్డుకు ఇరువైపుల నాటిన చెట్లను నరికితే వారిపై కేసులు నమోదు చేయించి చర్యలు తీసుకుంటామని కార్యదర్శి, సర్పంచ్ గోవింద్ తెలిపారు.



## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- నక్క రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ధర్పల్లి ఇంచార్జ్**

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రం లో ఎమ్ ఆర్ పి ఎస్ ఇంచార్జ్ నక్క రాజేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితిసమాజహితమే ఉద్యమతత్వంఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ పతాకాన్ని ప్రతి గ్రామంలో జులై 7న ఎగరవేయాలి సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి ఆ విజయ ఫలాలను మాదిగ, మాదిగ ఉప కులాలకు అందించి రేపటి తరాల భవిష్యత్తుకు చెరగని చరిత్రను నిర్మించిన ★ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం జూలై 7 ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకుందాం సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు .దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేక



పోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. పోరాటాల ద్వారా సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయడం కోసం ఎంఆర్పీఎస్ శ్రేణులు కృషి చేయాలని నూతన నిర్మాణాలను చేపడుతూ మన ఆత్మ గౌరవ జెండాను మన వాడల్లో ఎగురవేసి మన అధినేత మందకృష్ణ మాదిగ గారి జన్మదినం ఘనంగా జరపాలని ఆయన పిలుపు నిచ్చారు

## ఉప్పల ఆశ్రమ పాఠశాలలో శ్రీతన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు అన్నదానం -వెల్జాల్ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్, తిరుమణి రవి గౌడ్**

**తలకొండపల్లి , నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఎక్స్ రోడ్డు సమీపం లోని ఉప్పల అనాథ ఆశ్రమ పాఠశాలలో కలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన తిరుమణి సుధాకర్ గౌడ్ కుమారుడు శ్రీతన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీతన్ గౌడ్ బాబాయిలు తిరుమని రాఘవేందర్ గౌడ్, తిరుమణి రవి గౌడ్ ల ఆధ్వర్యంలో ఆశ్రమ విద్యార్థులకు సోమవారం మధ్యాహ్నం పోషక విలువలతో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి, పిల్లల ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..శ్రీతన్ గౌడ్ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆశమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులందరూ చదువుతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు.కార్పొరేట్ స్థాయికి దీటుగా ఆశ్రమ విద్యా



ర్థులకు భోజన సౌకర్యం కల్పించినందుకు ఆశ్రమ నిర్వాహకులు ఉప్పల వెంకటేష్ దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మానవతా కార్యక్రమంలో అయిల్ శ్రీశైలం గౌడ్,యాదగిరి,భీమయ్య ,విజయ్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్,వార్డు సభ్యుడు వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరగాలని,దాతలు ముందుకు రావాలని వారు హర్షం వ్యక్తం చేశారు.

## పీయం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో మండల తహసీల్దార్ రవీందర్ రావు ఎస్ఐఆర్ (SIR) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు గారు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రజల భాగస్వామ్యం, ఓటరు జాబితా ప్రాముఖ్యత, పౌరుల బాధ్యతలు, సరైన సమాచారాన్ని నమోదు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. సమాజంలో అవగాహన పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, వారు తమ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు కూడా ఈ విషయాలను తెలియజేసి బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ప్రభుత్వ కార్యక్రమాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చని ఆయన తెలిపారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ, అవగాహనతో కూడిన పౌర సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వ కార్యక్రమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పౌరస్పృహ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించడం ద్వారా విద్యార్థులు సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రావు, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి,పౌరశాస్త్ర అధ్యాపకురాలు హేమలత,ఉపాధ్యాయులు ,జూనియర్ అసిస్టెంట్లు సాగర్,ఉదయ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులకు అడ్డాగా మారిన ఖమ్మం టిఎస్ఆర్టిసి బస్టాండ్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమమార్గంలో అధిక ధరలకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ లను విక్రయిస్తున్నారని ఖమ్మం అర్బన్ ఎంఈఓ తనిఖీలు చేసి సీజ్ చేసిన తెల్లారి నుండే విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, పర్యవేక్షణ కొరవడి, తెలిసి విక్రయాలు జరుగుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఖమ్మం అర్బన్ ఎంఈఓ ని సస్పెండ్ చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ లను అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారని తెలుసుకొని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంబంధిత ఖమ్మం అర్బన్ ఎంఈఓ ద్వారా సీజ్ చేయించామని, సీజ్ చేసిన తాళం తీసేసి మరుసటి రోజు నుండి విక్రయాలు చేస్తున్నా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని, విక్రయాలు జరిపే ఆయా పాఠశాలలు, నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ నీ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై శ్రీజ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బొట్ల సాగర్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా మార్చి, ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం, యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ లను నిబంధనలకు విరుద్ధంగా, విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుంటే కొందరు విద్యాశాఖ అధికారుల వలన విద్యాశాఖ అప్రతిష్ట పాలవుతుందని అన్నారు. పట్టణ ఎంఈఓ ఆఫీస్ కి వెళ్తే స్కూల్లో ఉన్నారని స్కూలుకు వెళ్తే ఆఫీసులో ఉన్నారని కాలయాపన చేస్తున్నారు ఇంతవరకు కూడా ఒక్క ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల పై స్వధాహోగా విద్యా వ్యాపారం పట్ల చర్య తీసుకున్న పరిస్థితి లేదు అని ఆయన ఆవేద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బొట్ల శ్రావణ్, షేక్ అన్సర్ పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరాధ్యుడు జగ్జీవన్ రామ్

**- డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ , నేటి శుభోదయ :** పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల ప్రజల ఆరాధ్యుడు ఆశా కిరణం జగ్జీవన్ రామ్ అని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్ర సమర యోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో నివాళులర్పించారు. పాల్వంచ బస్టాండ్ వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కొత్వాలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశంలోని బడుగు వర్గాల ప్రజలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా, సముచిత స్థానం లభించినప్పుడే ఆయన ఆత్మ కి శాంతి చేకూరుతుందన్నారు. దేశంలో సమ సమాజ స్థాపన కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని కొత్వాల అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు, సీరపు సుగుణ, నాయకులు మహిపతి రామలింగం, దండోరా శ్రీను, బండి లక్ష్మణ్, వై.వెంకటేశ్వరరావు, ఎస్ కే భాష, బండి నాగరాజు, బూసి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకి కొమ్ము కాస్తున్న ఖమ్మం అర్బన్ ఎంఈఓ ని సస్పెండ్ చేయాలి



**ఖమ్మం , నేటి శుభోదయ :** ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమమార్గంలో అధిక ధరలకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ లను విక్రయిస్తున్నారని ఖమ్మం అర్బన్ ఎంఈఓ తనిఖీలు చేసి సీజ్ చేసిన తెల్లారి నుండే విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, పర్యవేక్షణ కొరవడి, తెలిసి విక్రయాలు జరుగుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఖమ్మం అర్బన్ ఎంఈఓ ని సస్పెండ్ చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ లను అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారని తెలుసుకొని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంబంధిత ఖమ్మం అర్బన్ ఎంఈఓ ద్వారా సీజ్ చేయించామని, సీజ్ చేసిన తాళం తీసేసి మరుసటి రోజు నుండి విక్రయాలు చేస్తున్నా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని, విక్రయాలు జరిపే ఆయా పాఠశాలలు, నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ నీ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై శ్రీజ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బొట్ల సాగర్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా మార్చి, ఇష్టానుసారంగా ఫీజులు పెంచడం, యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ లను నిబంధనలకు విరుద్ధంగా, విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుంటే కొందరు విద్యాశాఖ అధికారుల వలన విద్యాశాఖ అప్రతిష్ట పాలవుతుందని అన్నారు. పట్టణ ఎంఈఓ ఆఫీస్ కి వెళ్తే స్కూల్లో ఉన్నారని స్కూలుకు వెళ్తే ఆఫీసులో ఉన్నారని కాలయాపన చేస్తున్నారు ఇంతవరకు కూడా ఒక్క ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల పై స్వధాహాగా విద్యా వ్యాపారం పట్ల చర్య తీసుకున్న పరిస్థితి లేదు అని ఆయన ఆవేద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బొట్ల శ్రావణ్, షేక్ అన్సర్ పాల్గొన్నారు.

## తక్షణమే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందించాలి




**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫాంలు అందించాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాఠశాలలు ప్రారంభమైన రోజునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందిస్తామని హామీ ఇచ్చి, నేటి వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు.పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పూర్తి స్థాయిలో అందకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా పుస్తకాలు, నోట్‌బుక్స్ అందించకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు ఎంఈవో పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రానికి ఇప్పటికీ పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే పరిసితి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యార్థుల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవుతున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్ వంటి సంస్థలకు అప్పగించడం వల్ల అనేక చోట్ల నాణ్యతలేని భోజనం అందుతోందని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే మహిళా సంఘాల ద్వారా మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి కార్యాలయాలను ముట్టడిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్, జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్, బాలాజీ, జిల్లా నాయకులు వీరేందర్, లోకేష్,శ్యామ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు మాఫీ చేసి తిరిగి పంట రుణాలు అందించాలి



**ఖమ్మం, నేటి శుభోదయ :** వైరా నియోజకవర్గంలోని ఏన్కూర్ మండల పరిధిలోని మూలపోచారం, రాంనగర్ తండా, రంగాపురం, నెమలిపురి, కేసుపల్లి గ్రామాల పోడు గిరిజన రైతులకు గత ప్రభుత్వ హయాంలో అటవీ హక్కుల చట్టం కింద హక్కు పత్రాల ఆధారంగా పొందిన పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించకపోవడంతో, తెలంగాణ గిరిజన సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు రుణమాఫీ చేయాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీపీఎం ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు పోడు గిరిజన రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రుణమాఫీ ఎందుకు అమలు కాలేదనే విషయంపై మండల వ్యవసాయ అధికారి, తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ తిమ్మారావుపేట శాఖ మేనేజర్‌తో అధికారులు చర్చించి పూర్తి వివరాలు తెలుసుకుంటామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో పోడు రైతుల సమస్యలు, రుణమాఫీ అంశాన్ని వివరించారు. రైతుల గోడును విన్న కలెక్టర్, ఈ సమస్యను రాష్ట ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పోడు రైతులకు ఇచ్చిన పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. దీంతో వడ్డీలు పెరిగి రైతులపై భారీ భారం పడిందని, బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసి వేధించడం అన్యాయమని విమర్శించారు.మూలపోచారం ప్రాంతంలోని పోడు గిరిజన రైతులందరికీ వెంటనే రుణమాఫీ అమలు చేసి, తిరిగి ప్రతి రైతుకు రూ.1 లక్ష వరకు పంట రుణం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికల లెనిన్, పోడు రైతులు రామీ, సుగుణ, భారతమ్మ, రంగి, ఎల్లమ్మ, సక్కుబాయి, మంగమ్మ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మూడు రోజులపాటు సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు

**- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**చిన్నంబావి, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 06, (నేటి శుభోదయ), భద్రాచలంలో నేటి నుండి మూడు రోజులు పాటు భద్రాచలం కేంద్రంగా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా తెలిపారు. శిక్షణ తరగతుల ఏర్పాట్ల పర్యవేక్షణకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమకాలీన రాజకీయ అంశాలపై ప్రముఖులు ఇందులో విస్తృత బోధన చేయనున్నారని తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గోదావరి కరకట్ట సమీపంలోని కమ్మ సత్రంలో, 09వ తేదీన రాఘవ నిలయం రెడ్ల సత్రం లో జరిగే శిక్షణా తరగతులతోనే పార్టీ సిద్ధాంత పరిపుష్టి, బలోపేతం సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక శిక్షణా తరగతులలో ఇరు జిల్లాల నుంచి సుమారు 300 మంది సమితి సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ శిక్షణా తరగతులను సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ప్రారంభించనున్నారని, ముఖ్య అతిథిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొనను న్నారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సాగే ఈ తరగతులలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి, ప్రొఫెసర్ యుగల్ రాయలు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మోహన్ రెడ్డి, సోమసుందర్, ఎస్ వేణుగోపాల్, చలసాని వెంకట రామారావు, భాగం హేమంతరావు, వి మల్లికార్జున్ రావులు పలు ముఖ్యమైన అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడే ఈ శిక్షణా తరగతులను సిపిఐ శ్రేణులు, సమితి సభ్యులు హాజరై విజయవంతం



చేయాలని సాబీర్ పాషా పిలుపునిచ్చారు.

# డంపింగ్ యార్డ్‌లో ఆధునిక వ్యర్థాల నిర్వహణపై ప్రశంసలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** సోమవారం రాయికల్ మున్సిపాలిటీ బృందం తొలుత ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడ అమలు చేస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. డీఆర్‌సీసీ కేంద్రంలో పొడి వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, రీసైక్లింగ్‌కు పంపించే విధానాన్ని అధికారులు వివరించారు. అలాగే తడి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి సేంద్రీయ ఎరువుగా తయారు చేస్తున్న విధానాన్ని బృందం ఆసక్తిగా పరిశీలించింది.డంపింగ్ యార్డ్‌లో కొనసాగుతున్న బయో–మైనింగ్ ప్రక్రియను పరిశీలించిన బృందం, సుమారు 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను తొలగించి 22 ఎకరాల భూమిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడం పట్ల అభినందనలు తెలిపింది. రీక్లెయిమ్ చేసిన భూమిలో మినీ ఫారెస్ట్‌ను అభివృద్ధి చేయడం, బయో–సాయిల్‌ను నగరంలోని పార్కులు, డివైడర్లలో వినియోగించడం, ఆర్ డి ఎఫ్ ను సిమెంట్ పరిశ్రమలకు తరలించడం వంటి చర్యలను ప్రశంసించింది. ఇలాంటి శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ విధానాలను తమ మున్సిపాలిటీలో కూడా అమలు చేసేందుకు కృషి చేస్తామని చైర్మన్ కట్కం రవి తెలిపారు.



**ఎఫ్ ఎస్ టి పి కేంద్రం సందర్శన**

అనంతరం బృందం ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను సందర్శించింది. నగరంలోని సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించే ఫీకల్ స్లడ్జ్‌ను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా నిర్వహిస్తున్న విధానాన్ని అధికారులు వివరించారు. ప్లాంట్‌లో వ్యర్థ జలాల శుద్ధి, ఘన మరియు ద్రవ వ్యర్థాల వేరు చేయడం, శుద్ధి అనంతరం పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న ప్రక్రియలను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. పారిశుధ్య నిర్వహణలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అనుసరిస్తున్న ఆధునిక విధానాలు ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని బృందం అభిప్రాయపడింది.

**ఎన్టీఆర్ పార్క్ అభివృద్ధికి ప్రశంసలు**

పర్యటనలో భాగంగా బృందం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్‌లో అభివృద్ధి చేసిన ఎన్టీఆర్ పార్క్‌ను సందర్శించింది. పార్కులో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిన్నారుల ఆట స్థలాలు, సుందరమైన ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, పరిశుభ్రమైన నిర్వహణ, సందర్శకులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి బృందం అభినందనలు తెలిపింది. ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా పార్కును అభివృద్ధి చేసిన విధానం తమను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాయికల్ మున్సిపాలిటీ చైర్మన్ కట్కం రవి మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక వసతులతో పార్కులను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఇదే తరహాలో రాయికల్ మున్సిపాలిటీలో కూడా పచ్చదనానికి పెద్దపీట వేస్తూ వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, చిన్నారుల ఆట స్థలాలతో కూడిన మోడల్ పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.

# బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**హైదరాబాద్, నేటి శుభోదయ :**

హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్నాటి యాదయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో డిలిమిటేషన్ బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు లో ప్రవేశ పెట్టడానికి తిరిగి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయని ఆ బిల్లుతోపాటు పార్లమెంటులో, అసెంబ్లీలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బీసీ ఎమ్మెల్యేలు బీసీ ఎంపీలను ఎన్నుకునే విధంగా రాజకీయ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని స్వాతంత్రం వచ్చి సుమారు 8 దశాబ్దాలు కావస్తున్నా ఇంతవరకు బీసీలకు రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయలేదని, అలా చేస్తే దేశంలో సామాజిక న్యాయం అందరికీ అందుతుందని దేశవ్యాప్తంగా ఆరువేల కులాలు ఉండగా ఇప్పుడు దాకా 5900 కులాలు పార్లమెంట్ గడప తొక్కలేదని, స్వాతంత్ర ఫలాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి ఆయా కులాల దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు అలాగే బడ్జెట్లో నిధుల కేటాయింపులు జరపాలని వారు విజ్ఞప్తి చేశారు.




# పెండింగ్ ఫీజు తిరిగి చెల్లింపులు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి - ఎస్ఎఫ్ఐ

**వికారాబాద్ , నేటి శుభోదయ :**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు తిరిగి చెల్లింపులు, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేసి విద్యారంగ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులతో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటి పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను భారీగా కుదించే ప్రయత్నాలను విరమించుకోవాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆరోపించారు. ఆ విధానాన్ని రద్దు చేసి గతంలో మాదిరిగా మహిళా సంఘాల ద్వారానే భోజన నిర్వహణ చేపట్టాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. విద్యాసంస్థల్లోనే పుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫారాలు విక్రయిస్తూ వ్యాపారం చేయడాన్ని ప్రభుత్వం అడ్డుకోవాలని



అన్నారు.పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన 7, 8, 9 ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, వికారాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, పవన్, దీపక్, అనిల్, సంజు, ముత్యం, సాయిరాం, సాయితేజ, పాండు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి వేడుకలు



**వైరా , నేటి శుభోదయ :**

వైరా మండల పార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త, భారత ఉపప్రధాని డా. బాబు జగ్జీవనరామ్ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం. అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాస్ రావు, పువ్వాళ్ళ రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, పెద్దపోలు లక్ష్మయ్య, కర్నాటి హనుమంతరావు, చెరుకూరి కిరణ్, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, కన్నెగటి నగేష్, జాలాది రామకృష్ణ, తెళ్ళూరి వీరయ్య, ఆది ఆనందరావు, ఏదునూరి కోటయ్య, బత్తుల శ్రీను, బండారు నాగరాజు, కన్నెగటి హుస్సేన్, బొడ్డు కృష్ణ, నారపోగు రవి, కంభపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బూతు ఏజెంట్లు సర్ ఫామ్ తప్పులు లేకుండా నింపండి



**వైరా , నేటి శుభోదయ :**

వైరా మున్సిపాలిటీ పరిధిలో ని 12వ వార్డులో సర్ కార్యక్రమాన్ని పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కట్ల రంగారావు మాట్లాడుతూ సర్ కార్యక్రమం లో ఫామ్ నింపే విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి ప్రతి కార్యకర్త సరిపట్ల జాగ్రత్త ఉండాలి. ఎక్కడా కూడా ఓటర్ల జాబితాలో ఓట్లు పోకుండా ఉండే విధంగా చూడాలి అని అన్నారు. ప్రతి ఒక్కరూ బూత్ ఏజెంట్లు జాగ్రత్తగా ఉండి ఓటర్ల తో ఫామ్ నింపించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి,కట్ల నాగరాజు రేచర్ల నాగేశ్వరావు ,రేచర్ల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుధాకర్

**ఏన్కూర్, నేటి శుభోదయ :**



తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మారావుపేటకు చెందిన ఏర్పుల సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య నుంచి సోమవారం ఉత్తర్వులు అందాయి. ఆయన ఆరికాయలపాడు పశువైద్యశాలలో సహాయకుడిగా పనిచేస్తున్నారు. పశువైద్యంలో ఇరవై ఏళ్లుగా విశిష్ట సేవలందించడంతోపాటు సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ అనేక అవార్డులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా పోరాడతానని అన్నారు.

## రోడ్డుపై గుంతలు.. వాహనదారుల అవస్థలు.



**ఏన్కూర్ , నేటి శుభోదయ :** మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన నూతన బ్రిడ్జిపై కంకర రాళ్లు తేలి వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు లింగన్నపేట రోడ్డు మార్గంలో గుంతలతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే గుంతలు కనపడక వాహనదారుల కు ప్రమాదాల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏన్కూర్ – తిమ్మరావుపేట మార్గంలో అనేక గుంతలు దర్శనమిస్తాయి. ఈనాటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

## చెక్కులను అందజేసిన వడ్డెబోయిన



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో గల 25వ డివిజన్ లో రూ 3, 64, 000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి సహకారంతో మంజూరైన మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డే బోయిన నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది . ఇఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు అనిశెట్టి గిరిబాబు, నాగిశెట్టి రాధాకృష్ణ, రా కొండే కృష్ణ, బండారు శ్రీనివాసరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

**- జిల్లా అధికారులతో కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష**




**వికారాబాద్ , నేటి శుభోదయ :** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో పాటు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సుధాకర్ లాల్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న చర్యలను వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లు తదితర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ నివారణకు సంబంధించిన అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచి, దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశం అనంతరం ఐడీఓసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. దోమలు పెరిగే ప్రదేశాలకు కారణమయ్యే వాడిపారేసిన కొబ్బరి బొండాలు, పగిలిన మట్టి కుండలు, పాత టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అధికారులు వివరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బసవరాజ్, జిల్లా పరిషత్ సీఈవో సుధీర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్

**—టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం ప్రారంభం**






**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఐబీఎం స్కిల్ బిల్డ్ మరియు టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలోఅడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లర్నింగ్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జూలై 6 నుండి 8వ తేదీ వరకు నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ సాధించడం మాత్రమే సరిపోదు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని, అలాంటి విలువైన అవకాశాన్ని ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విద్యార్థినులకు అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కొత్త విషయాలను నేర్చుకొని, తన ప్రతిభను మరింత మెరుగుపరచుకోవాలని, విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దడమే మా కళాశాల ముఖ్య లక్ష్యమని అందుకే ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పరుచుకొని ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుంటామని, దీనికి సహకరించిన ఐబీఎం స్కిల్స్ బిల్డ్, టాస్క్, ఎడ్యునెట్ ఫౌండేషన్, బృందానికి అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధస్సు , జనరేటివ్ ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , రోబోటిక్స్, బ్లాక్‌చెయిన్, ఎడ్జ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో వేగంగా రూపాంతరం చెందుతోంది. ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, పరిశ్రమకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కూడా అలవర్చుకోవడం అత్యంత అవసరమని, ఈ మూడు రోజుల కార్యక్రమం ద్వారా విద్యార్థులు హ్యాండ్స్–ఆన్ ట్రైనింగ్, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, డిజైన్ థింకింగ్, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, క్రిటికల్ థింకింగ్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకుంటారని, ఇవి భవిష్యత్తులో ఉన్నత విద్య, పరిశోధన, స్టార్టప్‌లు, ఉద్యోగ అవకాశాలలో వారికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి దినేష్ మాట్లాడుతూ టాస్క్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఏర్పాటు చేయబడిన ఒక ప్రముఖ వేదిక. కళాశాల విద్యను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించడం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం టాస్క్ ప్రధాన లక్ష్యమని, టాస్క్ ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), జనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, పైథాన్ ప్రోగ్రామింగ్, సాఫ్ట్ స్కిల్స్, ఆప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్, రెజ్యూమె బిల్డింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి అనేక రంగాలలో శిక్షణ అందించబడుతోందని, అంతేకాకుండా ప్రముఖ సంస్థలైన ఐబీఎం స్కిల్స్ బిల్డ్, సిస్కో, సేల్స్ ఫోర్స్, ఏ డబ్ల్యు ఎస్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి భాగస్వామ్య సంస్థల ద్వారా ప్రపంచ స్థాయి డిజిటల్ కోర్సులు, వర్క్‌షాప్‌లు, వెబినార్‌లు, సర్టిఫికేషన్ కార్యక్రమాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్యునెట్ ఫౌండేషన్‌కు చెందిన మాస్టర్ ట్రైనర్ పి. అజయ్ రెడ్డి, వనరుల వ్యక్తి, మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో ప్రాయోగిక శిక్షణ ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్యల పరిష్కార సామర్థ్యం, వినూత్న ఆలోచనా విధానం ఉద్యోగ అవకాశాలకు అవసరమైన పరిశ్రమ ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, కొత్త విషయాలను తెలుసుకోవడం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం, నిరంతరం నేర్చుకునే అలవాటును అలవరచుకోవడం చాలా అవసరమని, విజయవంతమైన కెరీర్‌కు క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జట్టుగా పనిచేసే సామర్థ్యం మరియు సమస్యలను పరిష్కరించే దృక్పథం ఎంతో ముఖ్యమైనవని , ఈ కార్యక్రమం ద్వారా మీరు ఈ లక్షణాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఐ. నరసింహారావు, సి ఎస్ ఎం ఎ ఐ డి విభాగళపతి ఎం వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డి రమేష్, ట్రైనింగ్ ఎంప్లాయిస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, అధ్యాపకులు మూడవ, నాలుగవ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం కృషి చేస్తాం



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల పరిధిలోని మూల పోచారం, రాంనగర్ తండా, రంగాపురం, నెమలిపురి, కేసుపల్లి గ్రామాల పోడు గిరిజన రైతులకు గత ప్రభుత్వ హయాంలో అటవీ హక్కుల చట్టం కింద హక్కు పత్రాల ఆధారంగా పొందిన పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించకపోవడంతో, తెలంగాణ గిరిజన సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు రుణమాఫీ చేయాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీపీఎం ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు పోడు గిరిజన రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రుణమాఫీ ఎందుకు అమలు కాలేదనే విషయంపై మండల వ్యవసాయ అధికారి, తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ తిమ్మారావుపేట శాఖ మేనేజర్‌తో అధికారులు చర్చించి పూర్తి వివరాలు తెలుసుకుంటామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో పోడు రైతుల సమస్యలు, రుణమాఫీ అంశాన్ని వివరించారు. రైతుల గోడును విన్న కలెక్టర్, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.... గత ప్రభుత్వ హయాంలో పోడు రైతులకు ఇచ్చిన పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. దీంతో వడ్డీలు పెరిగి రైతులపై భారీ భారం పడిందని, బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసి వేధించడం అన్యాయమని విమర్శించారు.మూలపోచారం ప్రాంతంలోని పోడు గిరిజన రైతులందరికీ వెంటనే రుణమాఫీ అమలు చేసి, తిరిగి ప్రతి రైతుకు రూ.1 లక్ష వరకు పంట రుణం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికల లెనిన్, పోడు రైతులు రామీ, సుగుణ, భారతమ్మ, రంగి, ఎల్లమ్మ, సక్కుబాయి, మంగమ్మ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యార్థులకు దిశానిర్దేశం..

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్



**నేరేడ్ మెట్, నేటి శుభోదయ :** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సం వత్సరం డిగ్రీ విద్యార్థుల కోసం సోమవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా చేరిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రాధాన్యత, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, ఉపాధి అవకాశాలు, కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలపై అధ్యాపకులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ, డిగ్రీ విద్య జీవితాన్ని మలిచే కీలక దశ అని, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణగా చదివితే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని అన్నారు. కళాశాలలో అందిస్తున్న విద్యా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అడవి రాజు విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని అనుసరించాలని సూచించారు. ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్ నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలపై వివరించారు. అకడమిక్ సమన్వయకర్త గుణాకర్ అకడమిక్ క్యాలెండర్, పరీక్షల విధానం, విద్యార్థుల బాధ్యతలు, కళాశాల నిబంధనలను వివరించారు.అధ్యాపకులు విద్యార్థి కేంద్రిత బోధన, కెరీర్ మార్గదర్శకత్వం, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, సహపాఠ్య కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించి, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, గ్రంథాలయం, ప్రయోగశాలలు, వివిధ విభాగాలు సహా కళాశాల సౌకర్యాలను పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, డాక్టర్ స్వాతి, ప్రొఫెసర్ వెంకటరెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ మల్లిక, డాక్టర్ వినోద్ కుమార్, పి. వనజ, డాక్టర్ జగన్, డాక్టర్ అహల్య, పి. శైలజ, స్కాలర్‌షిప్ ఇన్‌చార్జి రాజేశ్ బాబు తదితర అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ పెన్షనర్ల హెల్త్ కార్డులు ఈనెల 15లోగా విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం




**ఖమ్మం, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వజ్జా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏం సుబ్బయ్య, తాళ్లూరి వేణు పెన్షనర్లకు పిలుపునిచ్చారు . రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జులై 15 నాటికి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని లేనిచో ఖమ్మం జిల్లా నుండి పెన్షనర్లు ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. పి ఆర్ సి ప్రయోజనాలు ఇవ్వకుండా డిఎలు ప్రకటించకుండా హెల్త్ స్కీమ్ ఉత్తర్వులు విడుదల చేయకుండానే ఉద్యోగ పెన్షనర్ల వేతనాల నుండి కొంత మొత్తాన్ని మినహాయించటం దేశ చరిత్రలో ఎక్కడా లేదని వారన్నారు. ఒకవైపు పెన్షనర్లు ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటూ ప్రకటనలతో కాలయాపన చేయడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. 2024 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వేలాదిమంది పెన్షనర్లకు నేటి వరకు పూర్తి ప్రయోజనాలు చెల్లించలేదని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా అమలు చేసే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతినెలా ఇచ్చే 2000 కోట్లు సరిపోవటం లేదని ప్రతినెల వందలాదిమంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని వారందరి ప్రయోజనాలు పూర్తిగా చెల్లించబడాలంటే నెలకు కనీసం 500 కోట్లు విడుదల చేస్తేనే కొంతకాలం వరకు పూర్తి చెల్లింపులు జరుగుతాయని వాస్తవ స్థితిని రాష్ట్ర ప్రభుత్వం గమనించి పెన్షనర్ల ఆందోళనకు ముందే బకాయిలు విడుదల చేసి పి ఆర్ సి ని ప్రకటించి హెల్త్ కార్డుల జీవోను అమలు చేసి హాస్పిటల్స్ లిస్టు వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచందర్రావు, దుర్గాదేవి, సుగుణ, రాజేంద్రన్, టీ జనార్దన్, ఆర్ వెంకటనారాయణ, బసవరాజు, ఉపేందర్ రావు, కాజా మొయినుద్దీన్, జానయ్య, ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు, దొడ్డ రమేష్, యు వెంకటేశ్వర్లు, జి ఆదినారాయణ, పి నాగేశ్వరరావు, గురవయ్య, బాబు, సత్యనారాయణ, గోవిందు, శంకర్రావు తోపాటు నగర శాఖ నాయకులు పెన్షనర్లు హాజరైయ్యారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసి సంఘంలో చేరిన సభ్యులను ఘనంగా సన్మానించారు .

# ఈద్గా–ఖబ్రస్తాన్ పరిరక్షణకు బచావో కమిటీ ఏర్పాటు

## - రాజ్యాంగ పరిరక్షణ వేదిక అనుబంధంగా నూతన కమిటీ నియామకం




**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో ఖమ్మం గాంధీచౌక్‌లోని చారిత్రక ఈద్గా, ఖబ్రస్తాన్‌ల పరిరక్షణ కోసం 'ఈద్గా– ఖబ్రస్తాన్ బచావో కమిటీ' ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 300 ఏళ్ల క్రితం నిజాం పాలనలో ఆసఫ్ జాహీ, కుతుబ్ షాహీ వారసుల కాలంలో ఈ చారిత్రక నిర్మాణాలు ఏర్పాటయ్యాయని, వాటి పరిరక్షణ ప్రతి ముస్లిం మైనారిటీ బాధ్యత అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో కొందరు ఆక్రమణదారులు ఈ స్థలాలపై కన్నేసి అక్రమాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక చొరవ తీసుకుందని ఆయన తెలిపారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో చర్చించి ఖబ్రస్తాన్‌ను శుభ్రపరచడం, ఈద్గా పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, చారిత్రక ప్రాధాన్యతకు భంగం కలగకుండా రూపురేఖలను సంరక్షించే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఇకపై 'ఈద్గా– ఖబ్రస్తాన్ బచావో కమిటీ' నిరంతరం ఈ ప్రాంతాల పర్యవేక్షణ చేపడుతుందని, మైనారిటీ సోదరుల అంత్యక్రియలకు అవసరమైన సహకారం అందించడంతో పాటు, ఖననానికి అవసరమైన వస్త్రాలను కూడా ఉచితంగా ఈ కమిటీ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమం ముగింపులో సభ్యులు 'ఈద్గా బచావో – ఖబ్రస్తాన్ బచావో', 'హమ్ సబ్ ఏక్ హై' నినాదాలతో ఐక్యతను చాటుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు సయ్యద్ సాదిక్ అలీ అభినందనలు తెలియజేసి, చారిత్రక వారసత్వ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని నూతనంగా కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా షేక్ గౌస్, ఉపాధ్యక్షులుగా జహీర్, పెంటూ సాహెబ్, ఖాజా సాహెబ్, జబ్బర్ సాహెబ్, గౌస్ భాయ్ ఖాన్ సాబ్, షేక్ రహీం సాహెబ్, సయ్యద్ నజీర్, కరాటే మాస్టర్ ఖాసీం, షేక్ సుభాని సాహెబ్, సెక్రెటరీగా హాబీ భాయ్, జాయింట్ సెక్రటరీగా నాగుల్ మీరా, ట్రెజరర్ గా ఆరిఫ్ తదితరులను నియమించడం అయింది.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలకు అస్వస్థత



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ఆర్టీసీ లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలు అస్వస్థతకు గురైంది. ప్రయాణికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మహబూబాబాద్ జిల్లా, మరిపెండ మండలం లోని ఎరజర్ల గ్రామానికి చెందిన ఎలగాల కీతమ్మ ఆమె భర్త వెంకన్న లు కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కొద్ది దూరం వెళ్లగానే బస్సులో ఉన్న కీతమ్మ అస్వస్థతకు గురై బస్సులో సీటులోనే పడిపోయింది. దీంతో సహాచర ప్రయాణికులు విషయం ను డ్రైవర్ కు చెప్పటంతో వెంటనే బస్సు ను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ వద్దకు తీసుకెళ్లారు. అపస్మారక స్థితిలో ఉన్న కీతమ్మ కు ప్రథమ చికిత్స చేయించారు. కోలుకున్న తరువాత ఆమె తో పాటు ప్రయాణికులు అంతా కలిసి ఆదే బస్సులోనే ఖమ్మం వెళ్లారు.

# ఎన్నెస్పి భూముల ఆక్రమణలను తొలగించండి

## - కలెక్టరు దివాకర టిఎస్ కి సిపిఐ వినతి



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** ఖమ్మం కార్పోరేషన్ 12వ డివిజన్లో కొందరు సంపన్నులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నెస్పి స్థలాలను ఆక్రమించి స్థిర నివాసాలు ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలనీ కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ మాట్లాడుతూ 12వ డివిజన్లో ఎన్నెస్పి కాలువలకు సంబంధించిన స్థలాలను ఆక్రమించుకుని దుకాణాలను ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్నారని తెలిపారు. గతంలో ఇదే ప్రాంతంలో పేదలు నివసిస్తుంటే న్యాయస్థానాల ద్వారా పేదలను వెళ్లగొట్టేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులే ఇప్పుడు ఆక్రమణలకు పాల్పడుతున్నారని గాంధీ తెలిపారు. కొందరైతే 58, 59 జీవోలను ఉపయోగించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు దరఖాస్తు చేశారని వీటిని పరిశీలన చేసి తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వ స్థలంలో గ్రీన్ పార్కును ఏర్పాటు చేయాలని ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆముదాల వెంకన్న, జాకీర్, అక్రం, సత్యనారాయణ, రమణ, స్వామి, వెంకట్, ముత్తయ్య, సైదులు, భాస్కర్, అజయ్ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తులు, వీధి లైట్లు తీస్తున్నారని కాలనీ వాసులు జాగారం



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా నెల రోజులుగా అర్ధరాత్రి వేళలలో కాలనీ మొత్తం కు విద్యుత్ సరఫరా ను తీస్తున్నారు. ఎవరైనా తిరిగి కనెక్షన్ ఇస్తే తిరిగి మళ్లీ విద్యుత్ సరఫరా లేకుండా చేస్తున్నారు. వారిని పట్టుకునేందుకు కాలనీ యూత్ తెల్లవార్లు జాగారం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో ఎస్సీ, బీసీ కాలనీ లో గత నెల రోజులు గా గుర్తు తెలియని వ్యక్తులు వీధి లైట్లు వెలగకుండా. అర్ధరాత్రి లు సరఫరా ను కట్ చేస్తున్నారు. దీంతో కాలనీ లోని రెండు 'వార్డులు కూడ అంధకారంలో ఉంటున్నాయి. కొంత మంది తిరిగి వీధిలైట్ల యంసీబీ ని కలిపినప్పటికీ మళ్లీ కట్ చేస్తున్నారు. ఇక చేసేది "లేక పంచాయతీ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్ ఆధ్వర్యంలో కాలనీ యూత్ అంతా కాలనీ లో జల్లెడ పట్టారు. వారిని పట్టుకునేందుకు ఆది, సోమవారం రాత్రులలో కాలనీ లో యూత్ సభ్యులు అంతా జాగారం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కొడిరెక్క వినోద్, మన్నే నరేష్, బోడ ఉపేందర్, మందా సైదులు, నూకల సురేష్, పల్లపు నవీన్, బూరుగుగడ్డ కృష్ణ, ఇసుకుల శ్రీను, కోడిరెక్క శ్రీకాంత్, లింగం సత్యసాయి, తెలకపల్లి మోహన్, గుర్రం జాషువా తదితరులు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**ఖమ్మం, నేటి శుభోదయ :** విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు సొంతం అవుతాయని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ నిపుణులు ఎస్ ఎం అరుణ్ తెలిపారు. స్థానిక దూరదర్శన్ కేంద్రం వద్ద ఉన్న కాలేజ్ బాలికల వసతి గృహంలో ఆదివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ కోర్సును పూర్తి చేసుకున్న తర్వాత స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలు ఉన్నవారికే ప్రథమ ప్రాధాన్యతగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆంగ్ల పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఏరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్, సోప్ కిట్లను బహుకరించారు. ఏరా ఫౌండేషన్ చైర్మన్ ఫర్హా పరిశుభ్రత అంశాల గురించి ప్రచారంలో భాగంగా విద్యార్థినీలకు ఈ కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల నిపుణులు ఎస్ ఎం అరుణ్ , వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ కోమలి , హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ ఎం అరుణ్ ను హెచ్ డబ్ల్యు ఓ కోమలి, విద్యార్థినీలు ఘనంగా సత్కరించారు.

## విద్యారంగంలో ఎన్నో సంస్కరణల



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
విద్యా రంగంలో ఎన్నో మార్పుల కోసం అనేక సంస్కరణలు చేపట్టిన సృష్టికర్త డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేవైయం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ని నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతదేశ సమగ్రత కోసం, ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన గోప్ప దేశభక్తుడు అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్ . దోప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేంగే అని ఆయన గర్జించారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన సేవలు మరవలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, భువనాసి దుర్గారావు, మల్లెబోయిన గోవిందరావు, పురాణం దికవార్, కొండా హర్షవర్ధన్, సూరేపల్లి జ్ఞానరత్నం, షేక్ షర్ఫ్రుద్దున్, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తేజావత్ నాగరాజు, కాళంగి వెంకటేశ్వర్లు, గెల్లా నాగసాయి, బానోత్ శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు డివిజన్‌లో 108 అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రకటన




**చింతూరు, నేటి శుభోదయ :** చింతూరు ఐటీడీఏ పిఓ ఆదేశాల మేరకు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్, చింతూరు డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు.చింతూరు డివిజన్ పరిధిలో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు తెలిపారు.అంగన్వాడీ వర్కర్లు – 2 పోస్టులు, మినీ అంగన్వాడీ వర్కర్లు – 2 పోస్టులు, అంగన్వాడీ హెల్పర్లు – 104 పోస్టులుమొత్తం ఖాళీలు : 108 పోస్టులు ఉన్నాయని అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న విద్యార్హతలు, వయోపరిమితి, స్థానికత, అవసరమైన ధ్రువపత్రాలు, ఎంపిక విధానం, దరఖాస్తు గడువును జాగ్రత్తగా పరిశీలించి, నిర్ణీత గడువులోపు సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాలు, సీడీపీఓ కార్యాలయాలు, సంబంధిత అంగన్వాడీ కేంద్రాల నోటీస్ బోర్డులలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## కాలనీలు, మురికివాడల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి: బండి రమేష్

**కూకట్పల్లి, నేటి శుభోదయ :** కూకట్పల్లి నియోజకవర్గం లోని కాలనీలతో పాటు మురికివాడల్లో సైతం తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం కేపీహెచ్‌బీ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) హరి శంకర్‌ను కలిశారు.వాటర్ వర్క్స్ పరిధిలోకి వచ్చే సఫ్దర్ నగర్, దీన్ దయాళ్ నగర్, మోతి నగర్, 15వ ఫేజ్‌లలో కొత్తగా డ్రైనేజీ లైన్ల నిర్మాణం చేపట్టాలని, అలాగే మోతి నగర్‌లో వాటర్ సంపు నిర్మించాలని బండి రమేష్ జీఎంకు సూచించారు. అదేవిధంగా మురికివాడల్లో 20 వేల లీటర్ల ఉచిత తాగునీటిని అందించాలని కోరారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం కొనసాగిస్తామని బండి రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎంలు త్రినాధరావు, చంద్రశేఖర్, లక్ష్మయ్య, తూము వేణు, సతీష్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, రాజేష్, మైఖేల్, ఫణి కుమార్, రజిత, వనజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం

**- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టి లో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే సమగ్ర ప్రణాళిక రూపొందించి పారిశుద్ధ్య సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డి మాండ్ చేశారువర్షాకాలం దృష్ట్యా ఖమ్మాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉంచేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. పారిశు ద్ధ్యం లోపించడం అపరిశుభ్రత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిచోటా చెత్త పేరుకుపోవడం, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని పువ్వాడ ఆందోళన వ్యక్తంచేశారు.

## మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్





**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మెరుగైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో మణుగూరులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగుతున్నామని డీజీపీ తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ (EAGLE) వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ నూతన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్‌లో కల్పించిన ఆధునిక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలందించడంలో జిల్లా యంత్రాంగం పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ నూతన పోలీస్ స్టేషన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 06, (నేటి శుభోదయ),రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సంబంధిత అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించామని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి చేసి తిరిగి అందించిన వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) యాప్‌లో డిజిటైజేషన్ చేపట్టాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాల నమోదుకు వాలంటీర్ల సేవలను వినియోగించుకుని ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిటైజేషన్




ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌ను నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని సమీక్షిస్తున్నామని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు .ఈ సమావేశం లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలే దేశాభివృద్ధికి మార్గదర్శకం

### : డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం, బెంగళూరు, నేటి శుభోదయ :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, గొప్ప జాతీయవాది, దూరదృష్టి గల విద్యావేత్త డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బెంగళూరులోని జగన్నాథ భవన్‌లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీ కర్ణాటక, తమిళనాడు జాతీయ సహ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పుష్పాంజలి ఘటించి మహానేత సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక్, సీ.టి. రవి, ఎన్. రవి కుమార్, బెంగళూరు ఉత్తర జిల్లా బీజేపీ అధ్యక్షుడు హరీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రీతి, అసంఘటిత కార్మిక విభాగం నాయకులు, కార్యాలయ కార్యదర్శి లోకేష్, సంయుక్త కార్యదర్శి విశ్వనాథ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయత, నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆయన చూపిన మార్గం నేటికీ కోట్లాది మంది దేశభక్తులకు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. దేశ సమగ్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.బలమైన, సమైక్యమైన, అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణమే డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కల అని, ఆ



ఆశయాల సాధన దిశగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాలే పరమావధిగా భావించి ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలని సూచించారు.నాయకులు, కార్యకర్తలు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు.

## కుల్కచర్ల మార్కెట్ యార్డు నిర్లక్ష్యం..

### - రోడ్లపైనే ధాన్యం కొనుగోళ్లు

**వికారాబాద్ , నేటి శుభోదయ :** రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన మూడు ఎకరాల స్థలాన్ని దాతలు మార్కెట్ నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చినా, ఇప్పటివరకు అక్కడ రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో యార్డు ఉపయోగానికి నోచుకోవడం లేదని విమర్శిస్తున్నారు.మార్కెట్ యార్డులో గిడ్డంగులు, షెడ్లు, తాగునీరు, తూకం సదుపాయాలు వంటి కనీస వసతులు లేకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు అక్కడ జరగడం లేదని రైతులు తెలిపారు. దీంతో ప్రైవేట్ ఆర్తి వ్యాపారులు ప్రధాన రహదారి పక్కనే ధాన్యం కొనుగోలు చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.మార్కెట్ అధికారులు ఆర్తి వ్యాపారులతో కుమ్మక్కై యార్డును అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపించారు. రైతులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డును అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.మార్కెట్ నిర్మాణం జరగకపోవడంతో స్థలం విరాళంగా ఇచ్చిన భూ యజమానులు తమ భూమిని తిరిగి ఇవ్వాలని ప్రశ్నించగా, అధికారులు కేవలం ప్రహరీ గోడ నిర్మించి బాధ్యత ముగించుకున్నారని స్థానికులు తెలిపారు. అయితే, మార్కెట్ యార్డులో ఇప్పటికీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల స్థలం ఖాళీగానే ఉందని



చెప్పారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి మార్కెట్ యార్డులో గిడ్డంగులు, షెడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డు నిర్లక్ష్యానికి గురికావడంతో రైతులు రోడ్లపైనే ధాన్యం విక్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నేరేడ్ మేట్‌లో ఘన నివాళులు



**నేరేడ్ మేట్, నేటి శుభోదయ :** సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నేరేడ్మెట్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మొత్కుపల్లి నర్సింహులు నేరేడ్మెట్ మీదుగా ప్రయాణిస్తుండగా కార్యక్రమాన్ని గమనించి వాహనం ఆపి నాయకులు, కార్యకర్తలను పలకరించారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాబు జగ్జీవన్‌రామ్ దేశ రాజకీయాల్లో, సామాజిక న్యాయ సాధనలో అందించిన సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సీనియర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, సీనియర్ నాయకులు ఆండ్రస్ ప్రవీణ్ జాన్సన్, శంకర్‌రావు, మహేష్, బిల్డర్ కృష్ణ, ప్రభ, కృష్ణ, గోవర్ధన్, విజయలక్ష్మి , సాయినరేష్, మల్లిక, సుధా నాయుడు, కోటేశ్వరి తదితరులు పాల్గొని బాబు జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజావాణికి 131 ఫిర్యాదులు



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 131 ఫిర్యాదులు అందాయి.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్ భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్,డీఆర్ఓ గీత,జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్,డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు సాధించవచ్చు

### - జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్



**నిజామాబాద్, నేటి శుభోదయ :** డొంకేశ్వర్ మండల కేంద్రంలోని డొంకేశ్వర్ గ్రామంలో ఉద్యాన,పట్టు పరిశ్రమ,వ్యవసాయ,రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో PREUNIQUE ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ....ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు.కొత్తగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని,ఇప్పటికే సాగు చేస్తున్న రైతులు మంచి దిగుబడులు సాధిస్తూ సంతృప్తికరమైన ఆదాయం పొందుతున్నారని పేర్కొన్నారు.అలాగే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్న రైతులకు శాలువాలు కప్పి సన్మానించారు.కార్యక్రమంలో ఆర్మూర్,మోర్తాడ్,భీమ్‌గల్ డివిజన్ ఉద్యాన అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,ఎంఆర్వో ప్రసాద్,డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాపూరావు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించండి

**- కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి**




**ఖమ్మం, నేటి శుభోదయ :** పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ఏఐటి యుసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి ఏనుగు గాంధీ మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి మొదలైన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్ ధరలతో ఆటో కార్మికులు బతకలేని పరిస్థితి ఏర్పడింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12వేలు –ఆటో కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం ఈ హామీని అమలు చేయకపోతే ఆందోళన తప్పదన్నారు. కార్పొరేట్ –ఆన్లైన్ సర్వీసులను రద్దు చేయడంతో పాటు ఆటో కార్మికులకు ఉచిత ప్రమాద బీమాను వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు జాకీర్, ఏఐటియుసి కార్మికులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా



**ఖమ్మం , నేటి శుభోదయ :**
ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామస హాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, తదిత రులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

**లబ్ధిదారులకు భోజన సదుపాయం**

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి










**ఖమ్మం, నేటి శుభోదయ :**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథ పురం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వీడియో సమావే శంలో పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి మునిసిపల్ కమీష నర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి పట్టణ ప్రాంతాల్లో పంపిణీ ఆశించిన స్థాయిలో లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగ ళవారంలోగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అంద జేయాలని సూచించారు. అందజేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజే షన్ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదే శించారు.ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్‌వోలకు సూపర్వ ైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌వోలు) సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిం చాలని సూచించారు. అవసరమైన చోట ఎక్స్పీరియన్స్ ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్‌వోలకు సహకారం అందించా లని తెలిపారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలపై తప్పనిస రిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులను మరింత వేగవంతం చేసి నిరేశించిన గడువుల్లోగా పూర్తి చేయాలని, అదే సమయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 99.5 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటి వరకు 20.9 శాతం ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. పనితీరు బలహీనంగా ఉన్న బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) గుర్తించి, వారికి సూపర్‌వైజర్లను సహాయంగా నియమించినట్లు తెలిపారు. ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేం దుకు జిల్లాలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు వివ రించారు.ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 5 శాతం చొప్పున ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ జరుగుతోందని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. అవసరమైన ఓటర్లకు సంబంధిత ధృవీ కరణ పత్రాలు పొందేందుకు దరఖాస్తు చేసుకునేలా అధికా రులు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారంలను గడువు లోపు అందించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంను పూరించి,నిర్ణీత గడువు లోపు ప్రతి ఓటరు తప్పనిసరిగా బూత్ లెవెల్ అధికారికి అందించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధి కారులతో సమీక్ష నిర్వహించారు.అన్ని శాఖల జిల్లా అధికా రులు,ఉద్యోగులు అందరూ విధిగా ఈ నెల 24వ తేదీ లోపు ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓలకు అందించాల న్నారు.లేని పక్షంలో ఆగస్టు 5న ప్రచురించే ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు కోల్పోతారని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోకూడదని,అధి కారులు ఎంత పెద్ద హోదాలో,ఏ స్థాయిలో ఉన్నా ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఎన్యూమరేషన్ ఫారం అందించా ల్సిందేనని అన్నారు.జిల్లాలో దాదాపుగా అన్ని ప్రాంతాలలో ఇప్పటికే ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు.అయితే తీసుకున్న ఎన్యూమరేషన్ ఫారంలను తగిన వివరాలతో పూరించి,బీ.ఎల్.ఓలకు గడువు లోపు అందించడం ఎంతో ముఖ్యమని సూచించారు.ఈ మేరకు ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని,వివిధ శాఖల జిల్లా అధికారులకు,మండల స్పెషల్ ఆఫీసర్లు అవకాశం మేరకు తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి,ఎస్.ఐ.ఆర్ అమలు తీరును,బీ.ఎల్.ఓల పనితీరును పరిశీలించాలని అన్నారు.కాగా,ఎన్యూమరేషన్ ఫారం భర్తీ విషయంలో, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ,తగిన సహకారం అందించేందుకు వీలుగా కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఎన్నికల విభాగం పర్యవేక్ష కుడు బాలరాజ్ ను ఆదేశించారు.ఇదిలాఉండగా సంక్షేమ వసతి గృహాలు,పాఠశాలలు,రెసిడెన్షియల్ స్కూల్స్ ను క్రమం తప్పకుండా సందర్శించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.విద్యా సంస్థలను మొక్కుబడిగా సందర్శించ కుండా,వాటి పనితీరును నిశితంగా పరిశీలించాలని,ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్నది గమనించాలని అన్నారు.అధికా రుల సందర్శనతో విద్యా సంస్థల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు.ఓపెన్ బావులు వంటి ప్రమాదకర పరి స్థితులు నెలకొని ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు.వి ద్యార్థులు పాముకాటు,విష కీటకాల బారిన పడకుండా అన్నివిద్యా సంస్థల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అంకిత భావంతో ఉత్తమ స్థాయిలో విధులు నిర్వర్తించే మండల స్పెషల్ ఆఫీసర్ ను ఎంపిక చేసి తగిన ప్రోత్సాహకం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్,డీ.ఆర్.ఓ గీత,జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు,నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రత్యేక విద్యే బలమైన సాధనం



**నేరేడ్ మెట్, నేటి శుభోదయ :** దివ్యాంగులకు నాణ్యమైన విద్య అందించి వారిని సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ప్రత్యేక విద్య కీలక పాత్ర పోషిస్తుందని హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల యజమాని పటాన్ ఉమర్ ఖాన్ అన్నారు. హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలో బి.ఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్) 2024–26 బ్యాచ్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత పునరావాస మండలి (ఆర్‌సీఐ) గుర్తింపు, ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధంతో నిర్వహిస్తున్న ఈ కోర్సు ద్వారా విద్యార్థులు ప్రత్యేక విద్యలో నైపుణ్యం సాధించి ఆర్‌సీఐ లైసెన్స్ పొందుతారని తెలిపారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు ప్రత్యేక బోధన, స్పీచ్ థెరపీ, పునరావాస సేవలు అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసి సాధారణ విద్యా వ్యవస్థలో భాగస్వాములను చేయడంలో ప్రత్యేక విద్యావేత్తల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. సేవాభావంతో ఈ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమాజానికి గొప్ప సేవ చేస్తున్నట్టేనని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక విద్య అనేది ఉద్యోగం మాత్రమే కాకుండా మానవీయ విలువలతో కూడిన సేవా బాధ్యత అని అన్నారు. కోర్సులో పొందిన విజ్ఞానాన్ని దివ్యాంగుల అభ్యున్నతికి వినియోగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించడంతో పాటు, కోర్సు సమయంలో తమ అనుభవాలను, భవిష్యత్ లక్ష్యాలను పంచుకున్నారు. జూనియర్ విద్యార్థులు అవుట్‌గోయింగ్ బ్యాచ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో ఆడియోలజీ అండ్ స్పీచ్ విభాగం ప్రిన్సిపల్–కమ్–డైరెక్టర్ డాక్టర్ ఆర్ముగం, డాక్టర్ శ్రీవిద్య, స్పీచ్ విభాగ అధ్యాపకురాలు సుసన్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, 2024–26 అవుట్‌గోయింగ్ బ్యాచ్ విద్యార్థులు, 2025–26 విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే వరకు కాళేశ్వరం పాటే పడుతరు..



**దమ్మపేట, నేటి శుభోదయ :**
కాంగ్రెస్ పార్టీ కూలిపోయే వరకు కాళేశ్వరం పాటే పాడుతారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో పాల్గొని పుట్ట మధూకర్ మాట్లాడుతూ కాళేశ్వరం వద్ద ప్రతిరోజు లక్ష క్యూసెక్కులకు పైగా నీళ్లు వృదాగా సముద్రం పాలు అవుతున్నాయని, వాటిని ఎత్తి రైతాంగానికి అందించి ఆదుకోవాలని ఆదివారం కేటీఆర్ కన్నెపల్లి సందర్శన చేశారని తెలిపారు. కాళేశ్వరం వద్ద నీళ్లు ఉన్నాయని యావత్తు టీవీ చానళ్లు,పత్రికలు మొత్తుకుంటున్నా ఇవాళ కూడా కాళేశ్వరం కూలిపోయింది నీళ్లు ఎక్కడి నుంచి ఇవ్వడని కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షం రైతులకు నీళ్లు అందించాలని కాళేశ్వరంలో నీళ్లు ఉన్నాయని చూపిస్తే ప్రభుత్వం నీళ్లు ఇస్తదేమోనని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారని , కూలిపోయిన రెండుపిల్లర్లు అలా ఉండంగనే నీళ్లు తీయచ్చు అని చూపించినా కాంగ్రెస్ పార్టీకి గింత భయంలేదన్నారు. అధికారం ఉందని అహంకారంతో మాట్లాడుతున్నారని, రైతులను ఆదుకోవాలని, బాగుచేయాలని రాష్ట్రాన్నిగొప్పగా తీర్చిదిద్దాలని ఒక్క శాతం కూడా ఆలోచన లేదన్నారు. రేవంత్‌రెడ్డి మంత్రివర్గమంతా సీఎం అడుగులకు మడుగులు ఒత్తుతూ ఆయన చేసే ప్రతి దొంగపనిలో వాటాల కోసం వెంట ఉంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం వద్ద నీళ్లు కళ్లకు కనబడుతుంటే కూడా మేము నీళ్లు ఎత్తిపోయమని అనడం దుర్మార్గమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కన్నెపల్లి నుంచి పంపుల ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు అందించే పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైరా మున్సిపాలిటీ 1వ, 20వ వార్డుల్లో సర్ కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం





**వైరా, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ మరియు 20వ వార్డుల్లో ప్రత్యేక ఓటర్ల సమగ్ర పునశ్చరణ సర్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లను కలిసి సర్ కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను చూపిస్తూ పూర్తి వివరాలు తెలియజేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా నమోదు ప్రక్రియనుపూర్తిచేసుకోవాలనిసూచించారు.నాయకులుమాట్లాడుతూ,దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ ప్రత్యేక ఓటర్ల సమగ్ర పునశ్చరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని కోరారు. ఓటును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనే ఉందని, ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు, సందేహాలు లేదా సవరణలు అవసరమైతే సంబంధిబియల్ బిల్ ఏ లను సంప్రదించాలని సూచించారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ద్వారానే ప్రజాస్వామ్యంలో ప్రజల స్వరం ప్రతిధ్వనిస్తుందని పేర్కొన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పామ్మి అశోక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, తేళ్లూరి వీరయ్య, కంభంపాటి సత్యనారాయణ, ఉండ్రు శ్యాంబాబు, 20వ వార్డు కౌన్సిలర్ఉండ్రువరలక్షి –శ్యాంబాబు, వాంకుడోత్ భిక్యా, తేజావత్ బాలమ్మ, మాజీ కౌన్సిలర్ గుగులోతు లక్ష్మీబాయి, తేజావత్ రాము, గుగులోతు దుర్గ, పృధ్వి, 1వ వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు బుడిగి వెంకన్న, కురిశెట్టి వెంకటేశ్వర్లు (నడిపి), దురిశెట్టి నరసింహారావు, మరికంటి గోపి, దాసరి నాగరాజు, దాసరాజు కుటుంబరావు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన మనీషా లక్ష్మి మదన్ లాల్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 9వ వార్డు రాజశేఖర్ నగర్‌లో గాయపడిన పసుపులేటి సురేష్‌ను బీఆర్ఎస్ నాయకురాలు మనిషా లక్షి , మదన్‌లాల్ పరామర్శించారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సురేష్ కుటుంబాన్ని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ చిన్న కోటయ్య , దేవరాజు, పాముల వెంకటేశ్వర్లు, విలసాగరం నరేష్, కర్నాటి భద్రయ్య పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెల్జాల్ అభివృద్ధి నా లక్ష్యం

## : వానరాసి వెంకటేష్



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా వార్డు సభ్యులతో కలిసి ప్రతి వీధినీ సందర్శిస్తూ,ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నట్లు సర్పంచ్ వానరాశి రాములమ్మ కుమారుడు వానరాసి వెంకటేష్ తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, గ్రామ కార్యదర్శి ఎండి వాజీద్‌లు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి వీధిని వారు స్వయంగా సందర్శించారు. ప్రతి వార్డ్ మెంబర్‌ను తమతో పాటు తీసుకెళ్తూ, ఆయా వార్డుల్లో ఉన్న స్థానిక సమస్యలపై సమగ్రంగా చర్చిస్తున్నారు.ప్రజల అవసరాలు, ఇబ్బందులు మరియు అభివృద్ధి లోపాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి,వెల్జాల్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలకు సరైన పరిష్కారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.ఈ క్షేత్రస్థాయి పర్యటన కార్యక్రమంలో వార్డు సభ్యులు దుళ్ల శ్రీశైలం, ఆవుల ఆంజనేయులు, ఎండి సుభాన్, దుబ్బ గణేష్, కారోబర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణిలో 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## నులిపురుగుల నివారణతోనే పిల్లల ఆరోగ్య పరిరక్షణ : డాక్టర్ ప్రవీణ్




**నిజామాబాద్ , నేటి శుభోదయ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు.పిల్లల్లో రక్తహీనత,పోషకాహార లోపం,ఎదుగుదల మందగించడం,చదువుపై ఏకాగ్రత తగ్గడానికి నులిపురుగులు కారణమవుతాయని తెలిపారు.ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని,పరిశుభ్రత పాటించే అలవాట్లు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## నాటు సార స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు

### -8 బైండోవర్ కేసులు నమోదు



**ఏన్కూర్, నేటి శుభోదయ :** నాటు సారా స్థావరాలపై కారేపల్లి ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మి సోమవారం దాడులు నిర్వహించారు. మండలంలోని టీ ఎల్ పేట, జన్నారం, గార్ల ఒడ్డు, ఎర్రబోడు తండాల్లో దాడులు నిర్వహించగా 8 మంది పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారిపై ఎస్ఐ వసంత లక్ష్మి బైండోవర్ కేసులు నమోదు చేసి స్థానిక తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు ఎదుట హాజరు పరిచారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై వసంత లక్ష్మి తో పాటు సిబ్బంది వీరభద్రం, నరసింహారావు, సుమన్ పాల్గొన్నారు.

## జిల్లా నుండి అత్యపత్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికలు




**నిజామాబాద్ , నేటి శుభోదయ :** జిల్లా అత్య పత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల బాలికల ఎంపికలు కలెక్టర్ గ్రౌండ్ లో విజయవంతంగా పూర్తి చేసినట్లు అధ్యక్షుడు వినోద్ రెడ్డి,సెక్రటరీ సంజీవ్ తెలిపారు.ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసామని,వారు ఈనెల 10వ తేదీ నుండి హైదరాబాదులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ..అత్య పత్య క్రీడా చాలా పురాతమైన క్రీడా అని,వివిధ రాష్ట్రాలలో ఈ యొక్క ఆటకు మంచి ప్రాముఖ్యత ఉందని,ఈ యొక్క గేమ్ ద్వారా ఎంతో మందికి సెంట్రల్ గవర్నమెంట్ లో ఉద్యోగా అవకాశాలు వచ్చాయని కొనియాడారు.క్రీడాకారులు అందరు కూడా పాఠశాల స్థాయి నుంచి ప్రతిభ కనబరిచి మంచి శిక్షణ తీసుకుంటూ ముందుకెళ్తే రానున్న రోజుల్లో జీవితంలో స్థిర పడటానికి అవకాశం ఎక్కువగా ఉంటాదని తెలిపారు.ముగింపు సమావేశానికి జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్ పాల్గొని క్రీడాకారులకు ఈ క్రీడ యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు.ఈ క్రీడా ద్వారా ఎంతోమంది క్రీడాకారులకు మేలు జరిగిందని,మీరు కూడా కష్టపడి ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాము, మీసాల ప్రశాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగారెడ్డి, స్వప్న, శోభా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి







**నిజామాబాద్ , నేటి శుభోదయ :** పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.ఎస్ఐఆర్ పురోగతిపై సోమవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.బీఎల్ఓలు,సూపర్వైజర్లు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని మంగళవారం లోపు పూర్తి చేయాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాలను పూరించే విషయంలో ఓటర్లకు సహకరించేలా పట్టణ ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్యూమఋరేషన్ ఫారాల సేకరణ,వివరాల డిజిటలైజేషన్ సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు.ముఖ్యంగా బీఎల్ఓ సూపర్వైజర్లు ఎన్యూమరేషన్ ఫారంల స్క్రూటినీలో అప్రమత్తంగా ఉంటూ కీలకంగా వ్యవహరించాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారంపై ఓటరు సంతకం,లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,బీఎల్ఓ సంతకం ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.కాగా,పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా నిర్ణీత గడువు లోపు పూర్తి చేసి వివరాలు పంపాలన్నారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 96 శాతం పూర్తయిందని,నిజామాబాద్ అర్బన్ లో కూడా మంగళవారం వరకు పూర్తి చేస్తామని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్లకు సహకరించేలా నిజామాబాద్ నగరంలో సర్కిల్ వారీగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని అన్నారు.ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ జరుపుతూ డిజిటలైజ్ చేయిస్తున్నామని,ఇప్పటికే 16శాతం పూర్తయ్యిందని సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు.కాగా,ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయడంలో బీఎల్ఓ,సూపర్వైజర్లు,ఏఈఆర్ఓలు అంకిత భావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భుజంగ రావు,సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,డీపీఓ శ్రీనివాస్ రావు,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని ధీరుడు బాబు జగ్జీవన్ రామ్



**షాద్ నగర్, నేటి శుభోదయ :** ఓటమి ఎరుగని ధీరునిగా ప్రపంచంలోనే సుదీర్ఘ కాలం రాజకీయ జీవితంలో ఉన్న ఏకైక చరిత్ర కల్గిన నాయకుడు స్వతంత్ర సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా రాజ్యాంగ రచన కమిటీ సభ్యునిగా భారత మాజీ ఉప ప్రధానిగా దేశ పునర్నిర్మాణం కోసం సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించిన ఆమహానీయుడు బాబు జగ్జీవన్ రాం గారని, భారత రాజకీయాల్లో అమోఘమైన పాత్ర పోషించిన పాలకుల కుల వివక్షత వల్ల తను భారత రత్నకు నోచుకోలేకపోయారని భారత ప్రభుత్వం స్పందించి దేశానికి అట్టడుగు వర్గాల ప్రజలకు ఆరు దశాబ్దాలు సేవ చేసిన బాబు జగ్జీవన్ రామ్ గారికి భారత రత్న ప్రకటించి గౌరవించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారురంగారెడ్డి జిల్లా,షాద్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్,బీసీ జనసేన ఆధ్వర్యంలో డా,బాబు జగజీవన్ రామ్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి బాబుజి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా మాదిగ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిసి జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా మంత్రిగా 50 ఏండ్లు గొప్ప పార్లమెంటేరియన్ గా 30 ఏండ్లు కేంద్ర మంత్రిగా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు బాధ్యతలు నిర్వర్తిస్తూ హరిత విప్లవ సృష్టికర్త యుద్ధ రంగ వ్యూహకర్త, కార్మిక సంక్షేమ చట్టాల రూపకర్త, సామాజిక సంస్కరణ ఉద్యమాల ముందడుగు సమతావాది,సంఘ స ంస క్ర ్త, బాబాసాహెబ్ సమకాలీకుడు,దళిత,పీడిత వర్గాలకు మార్గదర్శుడుగా డా,బాబు జగజీవన్ రామ్ గారు నిలిచారని అన్నారు బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలు చిరస్మరణీయం కార్మిక శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రి గా కమ్యూనికేషన్ తపాల రైల్వే రక్షణ శాఖ మంత్రిగా ఆయన చేసిన కృషి బడుగుల హక్కుల కోసం చట్టసభల్లో పోరాడిన విధానం ఆయన ద్వారా పొందిన మేలు మరచిపోలేనిదని స్వతంత్ర సమరయోధుడిగా రాజ్యాంగ రచన కమిటీ సభ్యునిగా దేశ పునర్నిర్మాణం కోసం సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ గారు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు చట్టసభల్లో పీడత వర్గాల గొంతుకగా కొట్లాడిన హక్కుల ఫైటర్ అని అన్నారు వారి ఆశయాల సాధన కోసం మహనీయుల కలలుగన్న అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉద్యమిస్తామని జగజీవన్ రామ్ గారి ఆశయాలను సాధిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద రమేష్,మేకల వెంకటేష్ బిసి జనసేన రాష్ట్ర సీనియర్ నాయకులు, జాతీయ బిసి జనసేన సీనియర్ నాయకులు వెంకటయ్య టీచర్, రవి గౌడ్ బీసీ నాయకులు,రాములు బాలు సాయి,భూషణ్ కుమార్, బొబ్బిలి పాండు,జెనిగి శ్రీశైలం, పానుగంటి శీను,ఎర్రోళ్ల సురేష్, సంగం శ్రీనివాస్, లింగారం లింగం పాల్గొన్నారు

# పిఆర్ సి -2023 వెంటనే ప్రకటించాలి

## జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి రత్న కుమార్



**ఖమ్మం, నేటి శుభోదయ :** పిఆర్ టి యు బొనకల్ మండల సభుత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పూర్వ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) ముష్టి కుంట్ల నందు సోమవారం ప్రారంభించారు. బోనకల్ మండలం ఉపాధ్యా యుల సమస్యల సేకరణ– సభ్యత్వ నమోదు లో భాగంగా విచ్చేసి, జడ్ పి హెచ్ ఎస్ ముష్టికుంట్ల లో జిల్లా పిఆర్ టి యు పూర్వ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు ( వైవి) ప్రారంభించి, మాట్లాడుతూ విద్యా రంగం ఎన్నో సమస్యల వున్నాయి. ఆ సమస్య లు పరిష్క రించే భాద్యత మన ప్రజా ప్రభుత్వం పై వున్నది. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల పై ఎన్నో వరాల కురుపించి, అధికారంలో వచ్చి న తరువాత అన్ని మరచి, వేల కోట్ల రూపాయల బకాయి లు ఇవ్వకుండా ,2 సంవత్సరాలైనా పూర్తి చెల్లింపు చేయడం లేదు. పిఆర్ సి గడువు దాటి మూడెలైన ఆ ప్రకటన లేనే లేదు. ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు సిపిఎస్ రద్దు, పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఏకీ కృత రూల్స్ అమలు, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, డిమాండ్ చేసినారు.సమాజంలో ఉపాధ్యాయుల ను చిన్న చూపు చూపే విధంగా ఉపాధ్యాయులకు బడిలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అని ప్రకటించడం చాలా విడ్డూరంగా వుంది, దీనిని గరిహిస్తున్నం.కానీ మా దీర్ఘ కాలం పెండింగ్ లో వున్న ఆర్థిక సమస్యలు , పెండింగ్ డిఏ లు, పిఆర్ సి ప్రకటించి ఆర్థిక స్వంత న చేకూర్చాలని, మేము దాచుకున్న మా జిపిఎఫ్ సొమ్ము, టిఎస్ జిఎల్ఐ సొమ్ము , రిటైర్ మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించాలని, పాఠశా లలలో ఉపాధ్యయ ఖాళీ లు నింపాలని, బదిలీ లు వెంటనే చేపట్టాలని , అన్ని కార్పొరేట్ ఆసుపత్రులు లలో వెద్యం జబ్బు నయం అయ్యే వరకు ట్రస్టు ఖర్చు భరించాలని, వెంటనే ఆరోగ్య కార్డ్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే .రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాస్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ రావు, మండలఉపాధ్యక్షులు ఎన్ రవి కిరణ్ , మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సి రాణి, జ్యోతిర్మయి , సుభాని తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఇసుక లారీ డ్రైవింగ్..

## - డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష..

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :**
మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు హెచ్చరించారు. సోమవారం భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిం చిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఓ వ్యక్తికి స్థానిక న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తనిఖీల సందర్భంగా ఓ వ్యక్తి మద్యం మత్తులో ఇసుక లారీని ప్రమాదకరంగా నడుపుతూ పట్టుబడ్డాడు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి, స్థానిక స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరి చారు.కేసు విచారించిన స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాందాస్, నేరం రుజువుకావడంతో ముద్దాయికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# అఖండ భారత్ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**షాద్‌నగర్, నేటి శుభోదయ :**
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా షాద్‌నగర్‌లో బీజేపీ నాయకుడు శ్రీవాస్ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, అఖండ భారత నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. "ఏక్ దేశ్ మే దో విధాన్, దో నిశాన్, దో ప్రధాన్ నహీ చలేగా" అనే నినాదంతో జమ్మూ కశ్మీర్ సంపూర్ణ విలీనం కోసం ఆయన అలుపెరగని పోరాటం సాగించారని, దేశ సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370, ఆర్టికల్ 35Aలను రద్దు చేయడం ద్వారా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాకారం చేసిందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, బలమైన, సమైక్య భారత నిర్మాణమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.అందె బాబయ్య మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయ వాది, దూరదృష్టి కలిగిన దార్శనిక నాయకుడని కొనియాడారు. దేశ సమైక్యత, జాతీయత కోసం ఆయన చేసిన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ, మల్చం మురళి, శ్రీనివాసా చారి ,రుషికేష్ ,రాము మలచలం,కానోజిశివ ,పద్మాసాయి చెవుల భాస్కర్ రాజేశ్వరి రవికుమార్ ,శ్రీను ,తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# చెక్కులు పంపిణీ చేసిన మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, నేటి శుభోదయ :** మంథని మండలం పుట్టపాక గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ కింద క్యాపిటల్ షెడ్ కట్టుకున్న లబ్దిదారులకు సోమవారం మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచ్, ఉప సర్పంచ్ చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఉప సర్పంచ్ ఎడ్ల శ్రవణ్ కుమార్,వార్డు సభ్యులు కన్నూరి సుదర్శన్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు చాట్లపల్లి రాజయ్య,కొమురయ్య, కొత్త రవి,కొత్త సదయ్య,కోరవేణి ప్రసాద్ పాల్గొన్నారు.

# పెంజర్ల గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్పిఓ వరలక్ష్మి



**షాద్నగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో సోమవారం జిల్లా పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) ఆకస్మికంగా పర్యటించారు.గ్రామపంచాయతీ కార్యాలయం,ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు,మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును వారు తనిఖీ చేశారు. కార్యాలయానికి విచ్చేసిన డీఎల్పిఓ వరలక్ష్మి శాలువాతో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కార్యాలయంలో రికార్డుల నిర్వహణ,ప్రభుత్వ పథకాల అమలు,మౌ లిక సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, పరిశు భ్రత,తరగతి గదుల నిర్వహణను,మధ్యాహ్న భోజనం నాణ్యతను,వంటశాల పరి శుభ్రతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్,ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,వార్డు సభ్యులు కే వేదాంత చారి, అర్బాస్,ఆర్ రాములు,కె మైబుజ్జి,మంద మాధవి,కాటం రమాదేవి,డీలర్ రాజేందర్ రెడ్డి, దేశాల జైపాల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ మంగళవారం సంతకు అధికారిక అనుమతి..



**మియాపూర్ , నేటి శుభోదయ :** మియాపూర్ నేటి శుభోదయ .. మంగళవారం సంత నిర్వహణకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎం సి) నుంచి అధికా రిక అనుమతి లభించింది. ఈ రోజు నుంచి ప్రతి మంగళవారం సంత అధికారిక అనుమతులతో యథావిధిగా నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ , సీఎంసీ కమిషనర్ మేడం , సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ మార్కెట్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్, రాధాకృష్ణ యాదవ్, గణేష్ ముదిరాజ్, దేవేందర్ , మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు, పలువురు ప్రముఖులు మియాపూర్ మార్కెట్ వెజిటేబుల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హైటెక్ సిటీలో హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ ప్రారంభం..




**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** హైటెక్ సిటీ గౌర ఫౌంటైన్ బిల్డింగ్ లో హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ ను ప్రముఖ వ్యాపార, సినిమా ప్రముఖులు ముఖ్య అతిథులు గా విచ్చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా మందిర్, కె ఎల్ ఎమ్ ఫ్యాషన్ మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్, టాలీవుడ్ డైరెక్టర్, ప్రొడ్యూసర్, మధుర ఆడియో ఫౌండర్ మధుర శ్రీధర్ రెడ్డి, నటి అనల సుస్మిత, నటుడు అభినవ్ సర్దార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైటెక్ సిటీలో చాయ్ ప్రియులను అలరించేలా నాణ్యతతో కూడిన చాయ్ ను కస్టమర్ ల కి అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## జిల్లా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**ఆర్ కృష్ణయ్య, బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్..**

**నుండి అత్య పత్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికలు**



**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :**
తార్నాక విద్యానగర్ బిసి భవన్ లో జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. ఉచిత విద్య ఉచిత వైద్యం, హాస్టల్ సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రేవంత్ రెడ్డి కి డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు కార్యాలయంలో జరిగిన జేఏసీ సమావేశంలో చర్చల్లో పాల్గొంటూ కార్పొరేట్ విద్యాసంస్థలు మెడికల్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు కుప్పలు తిప్పలుగా వచ్చినందున పేదలకు చదువు కొనడం కష్టంగా మారింది. పేద విద్యార్థులు చదువులు మానేస్తున్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రత్యేకించి ప్రతి సంవత్సరం బడ్జెట్లో పెట్టి విద్యకు అత్యధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. సోమ వారం రోజు జరిగిన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ వాళ్లతో చర్చించి తొందరలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం చేయాలని అందులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ కూడా తమ సమస్యలను చర్చించాలని కోరడం జరిగింది. అవినీతి లంచ గొండితనం పెరిగిపోయి పోలీస్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్లు ప్రభుత్వ ఆధీనంలో లేనట్టు నోట్ల కట్టలు బంగారు బిస్కెట్లు వెండి బ్యాంక్ బ్యాలెన్స్ కంట్రోల్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా బేరి రామచంద్ర యాదవ్ మరియు ఆర్కే సాయన్న ముదిరాజ్ కోరడం జరిగింది. బీసీలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తూ బడ్జెట్లో మేమెంతోమాకంత50 శాతం నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రాజకీయ ఆర్థిక సామాజిక అన్ని విధాల బీసీలకు న్యాయం చేసే వరకు మా పోరాటము ఆపేది లేదని గంటాపథంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీపురం హరికృష్ణ చారి, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు నాయి బ్రాహ్మణ శ్రీశైలం, యాదవ్ విద్యార్థి విభాగం కార్యదర్శి గౌరెల్లి అరుణ్ కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యపు రవీందర్, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో మోసంచేస్తున్న రేవంత్‌సర్కార్...



**మంథని, నేటి శుభోదయ :** గత ప్రభుత్వాల హాయాంలో పనిచేసిన ముఖ్యమంత్రులు రైతులు, విద్య, వైద్యం వంటి ఏదో ఒక రంగాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టారని, కానీ ప్రస్తుత రేవంత్ సర్కార్ ప్రజాపాలన పేరుతో ఇళ్ల కూల్చివేతలు, భవనాల కూల్చివేతలకే ప్రాధాన్యం ఇస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు.8 ఇంక్లైన్ కాలనీ లో సింగరేణి ఆర్ జీ -2, కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధి కారుల సమస్యల త్వరిత పరిష్కారం కోసం రిలే నిరహార దీక్ష చేస్తున్న అధికారులకు భీఆర్ఎస్ పార్టీ మరియు టీబీజీకెఎస్ తరపున మద్దతు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు దాదాపు 30 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఈ కాలంలో ఎన్నో ప్రభుత్వాలను చూశానని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్న రేళ్ల పాలనలో ప్రజలను అన్ని వర్గాల వారినీ అసంతృప్తికి గురి చేసిందని విమ ర్శించారు. దేశానికి వెలుగులు అందించే సింగరేణి సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, తరతరాలుగా సింగరే ణిలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు, హక్కులు కల్పించడం లేదని విమర్శించారు. సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ శాఖల్లో సమన్వయం లేకపోవడం వల్ల సింగరేణి సంస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని విమర్శించారు. సింగరేణికి సంబంధించిన మంత్రి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తే అయినప్పటికీ, సంస్థ ఈ స్థితికి చేరడం దురదృష్టకరమని అన్నారు. ఒకవైపు వేల కోట్ల రూపాయ లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతుండగా, మరోవైపు సింగరేణి కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్య లను పక్కనబెట్టి విలాసవంతమైన ఖర్చులకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శిం చారు. గత ప్రభుత్వం నిర్మించిన ప్రగతి భవన్‌పై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుతం ముఖ్యమంత్రి నివాసం, కార్యాలయాల నిర్మాణం పేరుతో భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని రైతులు, దివ్యాంగులు, వృద్ధులు, పేదల సంక్షేమా నికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. అలాగే సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు కూడా ఇప్పటివరకు నెరవేరలే దని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తమ పార్టీకి ప్రజలే రిమోట్ కంట్రోల్ అని పేర్కొన్నారు. కానీ బీజేపీ, కాంగ్రెస్‌లకు ఢిల్లీలో రిమోట్ కంట్రోల్ ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు మరింత ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కార్మిక సంఘాలతో చర్చించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రజా ఉద్యమాలను అణచివేయాలనే ప్రయత్నాలు చేసినా ప్రజల మద్దతును ఆపలేరని అన్నారు. కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనకు బీఆర్ఎస రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ వస్తే అడుగడుగునా అడ్డుకున్నా రని, అయినా వేలాది మంది స్వచ్ఛందంగా తరలివచ్చారని, ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఉన్న ఆదరణకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. సింగరేణి అధికారుల సంఘం రోడ్డెక్కి నిరసన చేపట్టాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. ఇది ప్రభుత్వానికి అవమానమేనని ఆయన అన్నారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్క రించి, ఉద్యమం మరింత ఉధృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారుల సంఘం చేపట్టే న్యాయబద్ధమైన పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించిన ఆయన, అధికా రులు ఎలాంటి కార్యాచరణ చేపట్టినా తమ పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# ప్రజలకు ఎస్ఐఆర్ పట్ల బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో అవగాహణ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోనీ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల18, 22, 23 వ డివిజన్ ప్రజలకు ఎస్.ఐ.ఆర్ అంశం పట్ల అవగాహనతో పాటు ఎన్యూమరేషన్ ఫారమ్స్ వివరాల నమోదు భర్తీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు షేక్ మక్బూల్, కర్నాటి కృష్ణ, పల్లా రోజ్లినా, ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఎండి ఖమర్ ఆధ్వర్యంలో... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పట్ల ప్రజలకు అవగాహనతో పాటు ఎన్యూమరేషన్ ఫారమ్స్ లో వారి వివరాల నమోదు భర్తీ కార్యక్రమం విజయ వంతమైంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూఅర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని వారన్నారు.జిల్లాలో 1460 మంది బూత్ లెవల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తున్నప్పటికీ కూడా అక్షరాస్యత కలిగిన ప్రజలలో కూడా కొంత ఆందోళన ఉన్న మాట వాస్తవమేనని, ఇక నిరక్షరాశుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు 11.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్త యినట్లు జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికీ తెలిపిందన్నారు. ఈకార్యక్రమంలోఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు డివిజన్ నాయకులు డివిజన్ నాయకులు బండారు శీను పరమేశ్వర రావు మున్ ఆఫ్ జమాల్, ఎస్కే తాజుద్దీన్ ఎస్.కె జావిద్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం(మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుల్షన్ నగర్ నాలా దుస్థితిపై డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన ఆంజనేయులు సాగర్..






**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని గుల్షన్ నగర్ బస్తీలో ఉన్న నాలాలో భారీగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, నిర్మాణ శిథిలాలు పేరుకుపోవడంతో వర్షాకాలంలో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. కొద్దిపాటి వర్షానికే నాలా నీరు పొంగిపొర్లి రోడ్లపై వరదనీరు పారడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అంతేకాకుండా పేరుకుపోయిన చెత్త కారణంగా దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. గుల్షన్ నగర్ నాలాను అత్యవసరంగా పూర్తిస్థాయిలో శుభ్రపరచడంతో పాటు, చెత్త తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు.డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నయీమ్, రోహిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ప్రైవేటు స్కూళ్ల నిలువుదోపిడీ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా లో ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరిపోతున్నాయి. చదువును వ్యాపారంగా మార్చేసి, సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుతున్నా ప్రైవేటు విద్యా సంస్థలు, నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న, విద్యాశాఖ అధికారులు. నిబంధనలకు విరుద్ధంగా అన్ని పాఠశాలల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, విక్రయిస్తూ, లక్షల రూపాయల దోపిడీకి తెరలేపినా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు ముడుచుకొని, కూర్చోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




**పుస్తకాల పేరుతో అడ్డగోలు వసూళ్లు**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరపకూడదు కానీ, యాజమాన్యాలు బహిరంగంగానే పుస్తకాల విక్రయాలు జరుపుతున్నాయి. కనీసం రెండో తరగతి చదివే చిన్నారి పుస్తకాలకే ఏకంగా రూ. 5,000 వసూలు చేస్తున్నారంటే పై తరగతుల విక్రయానికి దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు లభించే పుస్తకాలను, తామే స్వయంగా ముద్రించాము అనే నెపంతో నాలుగింతలు అదనపు ధరలకు విక్రయిస్తూ, తల్లిదండ్రుల నెత్తిన భారీ భారాన్ని మోపుతున్నారు.

**విద్యాశాఖ అధికారులు కంటితుడుపు**

**తనిఖీలేనా ?**

ఈ అక్రమాలపై విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత మొరపెట్టుకున్నా అధికారుల్లో చలనం కరువైంది. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే, కేవలం కంటితుడుపు తనిఖీలు చేసి, చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్ర బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల ఈ మౌనం వెనుక ప్రైవేట్ యాజమాన్యాలతో ఉన్న అంతర్గత ఒప్పందాలే కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

పిల్లలకు మంచి చదువు చెప్పించాలనే ఆశతో ప్రైవేట్ స్కూళ్లలో చేరిపిస్తే, ఫీజుల కంటే పుస్తకాలు, ఇతర వస్తువులకే వేల రూపాయలు గుంజుతున్నారు. సామాన్యులం ఈ భారాన్ని మోయలేకపోతున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి, ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు.

**విద్యాశాఖ అధికారులు పై, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై తక్షణ చర్యలు చేపట్టాలి**

లాభాపేక్షే ధ్యేయంగా సాగుతున్న ప్రైవేటు విద్యాసంస్థల వైఖరిని అదుపు చేయకపోతే సామాన్య పిల్లలకు చదువు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై, స్థానిక విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పుస్తకాల దోపిడీని అరికట్టి సామాన్య కుటుంబాలకు న్యాయం చేయాలని ఖమ్మం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హనుమకొండలో ఘనంగా డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు




**హనుమకొండ, నేటి శుభోదయ :** హనుమకొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, ప్రముఖ జాతీయవాది డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కాళీ ప్రసాద్ రావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత, భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. దేశ ప్రయోజనాలను కాపాడడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, భారతదేశ ఏకత్వం, అఖండత కోసం చేసిన త్యాగాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. రాజకీయ రంగంలో దేశభక్తి, జాతీయవాద భావజాలంతో విశిష్ట సేవలు అందించిన శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ మోర్చాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

# రాత్రి తాగడం.. పొద్దున్నే వాగడం

## తప్ప ఏ మంచి పనైనా చేసావా..? - బండ్ల గణేష్



రాజకీయాల్లో సంచలనం రేపుతున్న యూట్యూబర్ 'ప్రశ్న రావణ్' అలియాస్ జోసెఫ్ బచ్చలకూరి జోసెఫ్ అరెస్ట్ వ్యవహారం ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమ-ంలోనూ దుమారం రేపుతోంది. ఈ ఘటనపై నటుడు ప్రకాశ్ రాజ్, నిర్మాత బండ్ల గణేశ్ మధ్య సోషల్ మీడియాలో తీవ్ర వాగ్వాదం కొనసాగుతోంది.

**ప్రభుత్వంపై ప్రకాశ్ రాజ్ ఫైర్: 'గేమ్ ఆన్' అంటూ హెచ్చరిక**


ప్రశ్న రావణ్‌కు గన్నవరం కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంపై ప్రకాశ్ రాజ్ తీవ్రంగా స్పందించారు. కోర్టు పలుమార్లు బెయిల్ ఇచ్చినా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, ప్రశ్నించినంత మాత్రాన దేశద్రోహం కేసులు పెట్టడం సరైంది కాదని విమర్శించారు. రావణ్ ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ, "గేమ్ ఆన్" అంటూ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

**ప్రకాశ్ రాజ్‌కు బండ్ల గణేశ్ ఘాటైన కౌంటర్**

ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు బండ్ల గణేశ్ ఘాటుగా స్పందించారు. వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ, అనవసరంగా ఇతరుల గురించి మాట్లాడి తన విలువ తగ్గించుకోవద్దని సూచించారు. ఆయన చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

**కొత్తదేమీ కాని వివాదం**

ఇద్దరి మధ్య విభేదాలు కొత్తవి కావు. గతంలోనూ ప్రకాశ్ రాజ్‌ను లక్ష్యంగా చేసుకుని బండ్ల గణేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మరోసారి ఇద్దరి మధ్య ట్వీట్ వార్ మరింత ముదిరింది.




# జింబాబ్వే టూర్ కు టీమిండియా ఎంపిక...

## నాలుగు కొత్త ముఖాలకు చోటు




జింబాబ్వే పర్యటన కోసం భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) టీ20 జట్టును ప్రకటించింది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని ఈ జట్టులో నలుగురు యువ ఆటగాళ్లకు తొలిసారిగా చోటు కల్పించారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ హర్ష్ దూబె, వికెట్ కీపర్ బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్, పేసర్లు యశ్ ఠాకూర్, అశోక్ శర్మ తొలిసారిగా భారత జట్టులోకి వచ్చారు. మరోవైపు, గాయాల నుంచి కోలుకున్న స్టార్ ఫినిషర్ రింకూ సింగ్, ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ కూడా జట్టులోకి పునరాగమనం చేశారు. టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని కూడా జింబాబ్వే టూర్ కు ఎంపిక చేశారు. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్, ఇండియా-ఏ పర్యటనలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన యువ ఆటగాళ్లకు సెలక్టర్లు పట్టం కట్టారు. హర్ష్ దూబె ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌పై వన్డే అరంగేట్రం చేసి 3 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకలో ఇండియా-ఏ తరఫున కూడా రాణించాడు. అతడి విదర్భ జట్టు సహచరుడైన యశ్ ఠాకూర్, శ్రీలంకలో జరిగిన వన్డే ట్రై-సిరీస్‌లో, రెడ్-బాల్ సిరీస్‌లో ఐదేసి వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ తరఫున 14 మ్యాచ్‌ల్లో 510 పరుగులు చేసిన ప్రభ్‌సిమ్రన్ సింగ్‌కు జట్టులో స్థానం లభించింది. ఇక పేసర్ అశోక్ శర్మ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 22 వికెట్లతో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచి, ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున 6 వికెట్లు తీసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న సీనియర్ ఆటగాళ్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, సంజూ శాంసన్, ప్రసిద్ధ్ కృష్ణ, రవి బిష్ణోయ్ వంటి వారికి ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. వారి స్థానంలో ఈ యువ ఆటగాళ్లకు అవకాశం దక్కింది. భారత్, జింబాబ్వే మధ్య మూడు టీ20ల సిరీస్ జూలై 23న ప్రారంభమవుతుంది. తర్వాతి మ్యాచ్‌లు జూలై 25, 26 తేదీల్లో జరగనున్నాయి. అన్ని మ్యాచ్‌లకు హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదిక కానుంది. 2024 జూలైలో చివరిసారి జింబాబ్వేలో పర్యటించిన భారత్, సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకుంది. జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు భారత జట్టు శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబె, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్). ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోం

# అఖిల్ 'లెనిన్' కోసం రంగంలోకి ఎన్టీఆర్



మాన్ ఆఫ్ మాసెస్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్... అఖిల్ అక్కినేని కొత్త చిత్రం 'లెనిన్'కు తన గంభీరమైన స్వరంతో అదనపు బలాన్ని చేకూర్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న 'లెనిన్' సినిమాకు ఆయన వాయిస్ ఓవర్ అందించారు. ఈ సినిమా ఆరంభంలో వచ్చే కీలక ఘట్టాలను ఎన్టీఆర్ తన వాయిస్‌తో ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. సినిమాలోని శ్రీరాంపురం, భారతం మిట్ట అనే రెండు ముఖ్యమైన ప్రాంతాల నేపథ్యాన్ని, వాటి ప్రాముఖ్యతను ఎన్టీఆర్ తన స్వరంతో వివరించనున్నారు. ఈ చిత్రానికి ఆయన వాయిస్ ఓవర్ మరింత బలాన్ని ఇస్తుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో అధికారికంగా వెల్లడించింది. "పరిచయం అవసరం లేని స్వరంతో లెనిన్ ప్రపంచం పరిచయం కానుంది" అంటూ పోస్ట్ చేసి, దీనికి సంబంధించిన ఫొటోలను కూడా పంచుకుంది. జూలై 10న 'లెనిన్' చిత్రం థియేటర్లలోకి రానుంది. 'ఏజెంట్' సినిమా నిరాశపర్చిన తర్వాత అక్కినేని హీరో అఖిల్ సుదీర్ఘ విరామం తీసుకుని నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 10న థియేటర్లలోకి వస్తోంది. పూర్తిస్థాయి రూరల్ యాక్షన్, లవ్, ఎమోషనల్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. శివాజీ, బ్రహ్మాజీ, ఈశ్వరీ రావు, సునీల్ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా కథ పూర్తిగా రాయలసీమ, ముఖ్యంగా చిత్తూరు జిల్లా నేపథ్యంలో సాగుతుంది. అక్కడి సంస్కృతిలో భాగమైన ద్రౌపదమ్మ కొలువులు, కుటుంబ వివాదాలు, పౌరాణిక అంశాలతో కూడిన ప్రేమకథగా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందించారు. 'ఏజెంట్' తర్వాత ఎలాగైనా గట్టి విజయం సాధించాలనే పట్టుదలతో అఖిల్ ఈ సినిమా చేశాడు. ఇందులో అఖిల్ మాస్ లుక్, సంగీత దర్శకుడు తమన్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

# సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న 'ఓ సుకుమారి'... ఈ నెలలోనే రిలీజ్!




ఐశ్వర్య రాజేశ్, తిరువీర్ జంటగా నటించిన 'ఓ సుకుమారి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జబీఖీజ) ఈ చిత్రానికి ఖ/ఝా సర్టిఫికెట్ జారీ చేసింది. ఫాంటసీ అంశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని జులై 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజకీయ నాయకుడు కావాలనుకునే ఓ యువకుడు, సుకుమారి (ఐశ్వర్య రాజేష్) అనే పల్లెటూరి అమ్మాయి ప్రేమలో పడతాడు. అయితే ఆమెను ఎవరు తాకినా షాక్ కొట్టడం అనే విచిత్రమైన సమస్య చుట్టూ కథనం హాస్యభరితంగా, ఆసక్తికరంగా సాగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. తెలుగుతో పాటు తమిళం, ఇతర భాషల్లోనూ ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఖ/ఝా సర్టిఫికెట్ రావడంతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందని అంచనాలు నెలకొన్నాయి.

# సంజయ్ దత్‌ను సన్మానించిన బాలకృష్ణ..

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ సోమవారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ.. సంజయ్ దత్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కుమార్తె, ఆసుపత్రి ట్రస్టీ అయిన నారా బ్రహ్మణి కూడా పాల్గొన్నారు. గతంలో క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సంజయ్ దత్ ఈ ఆసుపత్రిని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, అత్యాధునిక చికిత్సా పద్ధతుల గురించి ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో బసవతారకం ఆసుపత్రి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. క్యాన్సర్ కేర్ మిషన్‌పై సంజయ్ దత్ చూపిన ఆసక్తికి ధన్యవాదాలు తెలుపుతూ నారా బ్రహ్మణి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. "ఈ రోజు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించిన సంజయ్ దత్ గారికి ధన్యవాదాలు. మా నాన్నగారు నందమూరి బాలకృష్ణతో కలిసి మీకు స్వాగతం పలకడం సంతోషంగా ఉంది. ఆసుపత్రి లక్ష్యాలు, సేవలపై మీరు చూపిన ఆసక్తిని మేము ఎంతో అభినందిస్తున్నాము. అవసరమైన వారికి ఆశ, స్వస్థత, నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించాలనే మా ఆశయానికి మీ పర్యటన మరింత బలాన్నిచ్చింది" అని బ్రహ్మణి తన పోస్టులో పేర్కొన్నారు.





Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620